విలేకరులు కావలెను
చట్టం మీ చుట్టం జాతీయ తెలుగు దిన పత్రిక
ప్రతి క్షణం ప్రజల పక్షం నిలబడే
చట్టం మీ చుట్టం దినపత్రికకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని జిల్లాల
వ్యాప్తంగా విలేకరులు కావలెను.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
9581419999


# చట్టం మీ చుట్టం

జాతీయ తెలుగు దిన పత్రిక


## తెలుగు రాష్ట్రాల్లో నేటి నుంచి ఒంటిపూట బడులు



**చట్టం న్యూస్ :**తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత దృష్ట్యా నేటి నుంచి అన్ని పాఠశాలల్లో ఒంటిపూట బడులు ప్రారంభం కానున్నాయి. ఏపీలో ఉదయం

మిగతా 2వ పేజీలో..

సంపుటి : 14 ● సంచిక : 63 Simultaneously Published from Kurnool AP &TS, Bengaluru, Mumbai, Chennai, Kerala, Patna, Kolkata & Delhi సోమవారం 16 మార్చి 2026 ● పేజీలు : 8 ● వెల 2/-

### యుద్ధం ఎఫెక్ట్..

## ఇంటర్ పరీక్షలను రద్దు చేసిన సీబీఎస్ఈ



**చట్టం న్యూస్ :** పశ్చిమాసియాలో ఇరాన్, ఇజ్రాయెల్ మరియు అమెరికా మధ్య నెలకొన్న భీకర యుద్ధ వాతావరణం విద్యావ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. ఇరు పక్షాలు పరస్పరం చమురు కేంద్రాలు, మిలిటరీ స్థావరాలే లక్ష్యంగా దాడులకు తెగబడుతుండటంతో.. స్థానికంగా ఉన్న భారతీయ

మిగతా 2వ పేజీలో..

### అసెంబ్లీలో ప్రధాన సమస్యలు

# అజెండా కావాలి!

**చట్టం న్యూస్ :**
అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 16న సోమవారం నుంచి ప్రారంభం కాబోతున్నాయి. సమస్యలు అనేకం ఉన్నాయి. సమస్యలపై చిత్తశుద్ధితో చర్చించాలి. ప్రజల కోణంలో సమస్యలపై చర్చలు జరగాలి. అంతే తప్ప అధికార, విపక్షాల మాటల యుద్ధానికి అసెంబ్లీ వేదిక కారాదు. తెలంగాణ ఏర్పాడి 12 ఏళ్లు కావస్తున్నా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. నాయకులు బాగుపడుతున్నారే తప్ప ప్రజలు బాగు పడడం లేదు. జీతాలకు డబ్బులు లేవు. ఉన్న డబ్బులు మిత్తీలకు సరిపోవడం లేదు. ట్రిలియన్ ఎకానమీ మాటలు మాట్లాడే ముందు, అప్పులను కంట్రోల్ చేయడం, దుబారా ఖర్చులను తగ్గించడం, ఉచిత పథకాలపై సమీక్షించడం అవసరం. ఖమ్మం జిల్లా వెలుగమట్లలో అన్యాయంగా పేదల ఇళ్ళు కూల్చి వారిని రోడ్డున పడేశారు. దానికి సమాధానం చెప్పాలి. ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో ఇంతటి ఘోరం జరగడం దుర్మార్గం కాకపోతే మరోటి కాదు. అందులో కేవలం ఓ 300 పైచిలుకు మందికి పట్టాలు ఇచ్చి చేతులు దులిపేసుకున్నారు. ఇల్లున్న వారందరినీ కూర్చుండబెట్టి చర్చిస్తే సమస్య వచ్చేది కాదు. దీనిపై సిఎం రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు ఎలాంటి ప్రతిస్పందన వ్యక్తం చేయలేదు. ఇకపోతే ప్రభుత్వ ప్రధాన ఎజెండాగా మూసీ ప్రక్షాళన ముందుకు వచ్చింది. మూసీని ప్రక్షాళన చేయాల్సిందే. అక్రమాలను తొలగించాల్సిందే. హైదరాబాద్‌కు విముక్తి కలగించాల్సిందే. దీనిపై పారదర్శకత ముఖ్యం. గతంలో కాళేశ్వరం నిర్మించిన కెసిఆర్ ఎలాంటి పారదర్శక లేకుండా నిర్మాణం చేయడం వల్ల లక్షకోట్లు గోదాట్లో పోసినట్లు అయ్యింది. ప్రజలు చెమటోడ్చి కడుతున్న పన్నులను ఇలా దుబారా చేయడం క్షమించరాని నేరం. ఇప్పుడు మూసీ ప్రక్షాళన కూడా అలా కాకూడదు. అందువల్ల దీనిప అఖిలపక్షంతో పాటు, పర్యావరణవేత్తలతో కమిటీలు వేసి చర్చించాలి. అలాగేఅసెంబ్లీలో సమగ్రంగా చర్చించాలి. నిర్మొహమాటంగా ఎలా ప్రాజెక్టును ముందుకు తీసుకుని వెళ్లాలనుకుంటున్నారో అసెంబ్లీ ద్వారా ప్రజలకు తెలియ చేయాలి. లండన్, దక్షిణ కొరియా, పారిస్, సింగపూర్, దుబాయ్, జపాన్ ఇలా అనేక రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుల స్ఫూర్తితో మూసీ నదీ పరీవాహకం ప్రక్షాళనతో పాటు భారీ ఎత్తున ఆకాశహర్మ్యాల మధ్య వెలుగులు విరజిమ్మితే అంతకంటే



మిగతా 2వ పేజీలో..

## నేటి నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు..

**చట్టం న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలు నేటి నుంచి అత్యంత కీలకంగా ప్రారంభం కానున్నాయి. కొత్త గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తొలిసారి ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించనుండటం ఈసారి ప్రత్యేకతగా నిలుస్తోంది. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం సుమారు పది రోజుల పాటు ఈ సమావేశాలను నిర్వహించాలని ప్రాథమికంగా



మిగతా 2వ పేజీలో..

## తిరుమలలో కట్టెల పొయ్యిపై వంటలు

**చట్టం న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమలలో గ్యాస్ సిలిండర్ల కొరత ఏర్పడింది. దీనివల్ల శ్రీవారి నిత్యాన్నదానం కార్యక్రమానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులు అప్రమత్తమయ్యారు. శనివారం నుంచి వంటశాలలో కట్టెల పొయ్యిలను

మిగతా 2వ పేజీలో..



## తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన చికెన్ ధరలు



**చట్టం న్యూస్ :** తెలుగు రాష్ట్రాల్లో మాంసం ప్రియులకు చికెన్ ధరలు షాక్ ఇస్తున్నాయి. గత వారం వరకు సాధారణంగా ఉన్న రేట్లు ఇప్పుడు ఒక్కసారిగా పెరిగిపోయాయి. ముఖ్యంగా హైదరాబాద్ వంటి నగరాల్లో కిలో చికెన్ ధర సుమారు 350 రూపాయల వరకు పలుకుతోంది.

**ధరలు పెరగడానికి ప్రధాన కారణాలు**

ప్రస్తుతం ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో కోళ్లు మృత్యువాత పడుతున్నాయి, దీనివల్ల ఉత్పత్తి తగ్గింది. వేసవి వేడి కారణంగా

మిగతా 2వ పేజీలో..

## పోలవరం పనుల కోసం నిధులు విడుదల!



**చట్టం న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచే లక్ష్యంతో ?1,508 కోట్ల నిధులను అడ్వాన్స్‌గా విడుదల చేస్తూ కేంద్ర ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో పోలవరం కోసం కేటాయించిన మొత్తం నిధుల నుంచి ఈ మొత్తాన్ని ముందస్తుగా మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభ్యర్థనకు

మిగతా 2వ పేజీలో..

## నెతన్యాహు మరణవార్తలపై స్పందించిన ఇజ్రాయెల్

**చట్టం న్యూస్ :** గత కొన్ని రోజులుగా ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఆరోగ్యంపై అంతర్జాతీయ సోషల్ మీడియా వేదికల్లో సాగుతున్న ఊహాగానాలకు తెరపడింది. ఆయనపై హత్యాయత్నం జరిగిందని, ఆ దాడిలో నెతన్యాహు మరణించారంటూ వైరల్ అవుతున్న వార్తలను ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం తీవ్రంగా ఖండించింది. ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేసింది.

గత కొన్ని రోజులుగా నెతన్యాహుకు సంబంధించి ఓ వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయింది. ఓ సమావేశంలో ఆయన మాట్లాడుతున్నప్పుడు చేతులు పైకెత్తగా, ఆయన చేతికి ఆరు వేళ్లు ఉన్నట్లు కనిపించడంతో ఈ వదంతులు మొదలయ్యాయి. ఇది ఏఐ సాయంతో సృష్టించిన డీప్‌ఫేక్ వీడియో అని, నెతన్యాహు చనిపోయి ఉండవచ్చని లేదా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారని నెటిజన్లు ప్రచారం చేశారు.

**"అవన్నీ పచ్చి అబద్ధాలు.."**

ఈ ప్రచారానికి మరింత బలం

మిగతా 2వ పేజీలో..



## బాబ్ ఎల్-మాండెబ్ జలసంధి మూసివేతకు హౌతీల ప్లాన్



**చట్టం న్యూస్ :** పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధ మేఘాలు ప్రపంచ దేశాలను కలవరపెడుతున్నాయి. ఇరాన్, ఇజ్రాయెల్ మరియు అమెరికా మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో, యెమెన్‌కు చెందిన హౌతీ రెబల్స్ ప్రపంచ వాణిజ్యానికి అత్యంత కీలకమైన బాబ్ ఎల్-మాండెబ్ జలసంధిని మూసివేసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఈ వ్యూహాత్మక మార్గాన్ని అడ్డుకోవడం ద్వారా అంతర్జాతీయ సరఫరా గొలుసును దెబ్బకొట్టాలని హౌతీలు యోచిస్తున్నట్లు రక్షణ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**యూరోప్-ఆసియా మధ్య నిలిచిపోనున్న నౌకాయానం**

భౌగోళికంగా ఈ జలసంధికి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో విడదీయలేని ప్రాధాన్యత ఉంది. ప్రపంచ మొత్తం వాణిజ్యంలో సుమారు 12 శాతం ఈ మార్గం గుండానే సాగుతుంది. ముఖ్యంగా, ప్రపంచ ఇంధన అవసరాలకు కీలకమైన ముడి చమురు మరియు సహజవాయువు రవాణాలో 10 శాతం వాటా ఈ జలసంధిదే. ఒకవేళ హౌతీలు ఈ మార్గాన్ని మూసివేస్తే, చమురు సరఫరా

మిగతా 2వ పేజీలో..

## భారత పౌరులు మాకు మద్దతు ఇవ్వాలి: ఇరాన్



భారతదేశంతో తమకు ఉన్న చారిత్రాత్మక, సాంస్కృతిక సంబంధాలపై ఇరాన్ ప్రతినిధి అబ్దుల్ మాజిద్ హకీమ్ ఇలాహి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ నాయకత్వం భారత్‌ను ఎప్పుడూ ఒక ప్రత్యేక మిత్రదేశంగానే చూస్తుందని, భవిష్యత్తులో ఈ బంధం మరింత విస్తృతం కానుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**నాయకత్వ మార్పు -- అదే అభిమానం**

ఇరాన్ మాజీ మరియు ప్రస్తుత సుప్రీం లీడర్ల దార్శనికతను ఈ సందర్భంగా హకీమ్ ఇలాహి గుర్తు చేసుకున్నారు: ఆయతుల్లా ఖమేనీ వారసత్వం: ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ ఆయతుల్లా ఖమేనీకి భారతదేశం అంటే అపారమైన గౌరవం ఉండేదని, ఇరు దేశాల మధ్య మైత్రి కోసం ఆయన ఎంతో శ్రమించారని తెలిపారు.

మొజ్తాబా ఖమేనీ కార్యాచరణ: కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ కూడా అదే బాటలో పయనిస్తున్నారని చెప్పారు. భారత్‌తో

మిగతా 2వ పేజీలో..

## నేడు ఐదు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్ విడుదల



**చట్టం న్యూస్ :**భారతదేశంలోని ఐదు కీలక రాష్ట్రాల్లో ఎన్నికల నగారా మోగనుంది. పశ్చిమ బెంగాల్, అస్సాం, తమిళనాడు, కేరళ రాష్ట్రాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన అధికారిక నోటిఫికేషన్‌ను కేంద్ర ఎన్నికల సంఘం నేడు విడుదల చేసే అవకాశం ఉంది. ఈ ఎన్నికల షెడ్యూల్‌ను వీలైనంత తక్కువ దశల్లో పూర్తి చేయాలని కమిషన్ యోచిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

**సాయంత్రం 4 గంటలకు నోటిఫికేషన్**

తాజా సమాచారం ప్రకారం, ఆదివారం సాయంత్రం 4 గంటలకు కేంద్ర

మిగతా 2వ పేజీలో..

## ఉక్రెయిన్‌కు ఇరాన్ వార్నింగ్: 'షాహెద్' డ్రోన్ల కూల్చివేతపై ఆగ్రహం!



**చట్టం న్యూస్ :** పశ్చిమాసియాలో రగులుతున్న యుద్ధ జ్వాలలు క్రమంగా ఇతర దేశాలకు కూడా విస్తరించే సూచనలు కనిపిస్తున్నాయి. తాజాగా ఇరాన్ పార్లమెంటరీ నేషనల్ సెక్యూరిటీ కమిటీ అధిపతి

మిగతా 2వ పేజీలో..

## 17న రవాణాశాఖ మొబిలిటీ సమ్మిట్

**హైదరాబాద్,మార్చి :** రవాణా రంగం అభివృద్ధి, విద్యుత్ వాహనాలు తదితర అంశాలపై చర్చించేందుకు హైదరాబాద్ కేంద్రంగా నేషనల్ మొబిలిటీ సమ్మిట్ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సమ్మిట్ నిర్వహణకు సంబంధించి రవాణా శాఖ కమిషనర్, ఇతర కీలక అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్చి 17న హైదరాబాద్‌లోని ప్రముఖ హోటల్‌లో 2వ నేషనల్ మొబిలిటీ సమ్మిట్ ప్రదర్శన నిర్వహిస్తున్నామన్నారు. దేశంలో రవాణా రంగం, స్మార్ట్ మొబిలిటీ, ఎలక్ట్రిక్ వాహనాలు, నగర రవాణా అభివృద్ధి వంటి అంశాలపై చర్చించేందుకు ఈ సదస్సు ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. ఎలేట్స్ టెక్నోమీడియా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో తెలంగాణ రవాణా శాఖ ముఖ్య భాగస్వామిగా ఉందని పేర్కొన్నారు.

## పర్యావరణవేత్త సోనమ్ వాంగ్ చుక్‌కు స్వేచ్ఛ

### నిర్బంధాన్ని రద్దు చేస్తూ హోంశాఖ ఉత్తర్వులు

**న్యూఢిల్లీ,మార్చి :** పర్యావరణవేత్త సోనమ్ వాంగ్ చుక్ నిర్బంధాన్ని రద్దు చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర హోంశాఖ ప్రకటన విడుదల చేసింది. దాదాపు ఆరు నెలల తర్వాత ఆయన జైలు నుంచి విడుదల కానున్నారు. లద్దాఖ్ కు రాష్ట్ర హోదా డిమాండ్ చేస్తూ గతేడాది లేహ్ ప్రాంతంలో అల్లర్లు జరిగిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో జరిగిన హింసాత్మక ఘటనల్లో నలుగురు ప్రాణాలు కోల్పోగా.. అనేక మంది గాయపడ్డారు. ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ పిలుపుతోనే ఈ ఆందోళనలు జరిగాయని కేంద్రం వెల్లడించింది. ఈ క్రమంలోనే జాతీయ భద్రత చట్టం కింద అతన్ని పోలీసులు అరెస్టు చేశారు. శాంతి భద్రతలను కాపాడాలనే ఉద్దేశంతో కస్టడీలోకి తీసుకున్నట్లు హోంశాఖ ప్రకటనలో వెల్లడించింది. లద్దాఖ్‌లో శాంతికి కట్టుబడి ఉన్నట్లు ప్రభుత్వం తెలిపింది. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం చర్చలు జరుపుతున్నట్లు వెల్లడించింది. ఈ క్రమంలో వాంగ్‌చుక్ నిర్బంధాన్ని తక్షణమే రద్దు చేయాలని నిర్ణయించినట్టు పేర్కొంది. అయితే, ప్రస్తుతం కొనసాగుతున్న బంద్‌లు, నిరసనల వాతావరణం శాంతిభద్రతలకు భంగం కలిగిస్తున్నాయని అభిప్రాయపడింది.

## నెతన్యాహు మరణవార్తలపై స్పందించిన ఇజ్రాయెల్

**మొదటి పేజి తరువాయి..**

చేకూరుస్తూ ఇజ్రాయెల్ ప్రభుత్వ అధికారిక ఖాతా నుంచి నెతన్యాహు మరణవార్తను పోస్ట్ చేసి డిలీట్ చేశారంటూ ఓ ఫేక్ స్క్రీన్‌షాట్ కూడా వైరల్ అయింది. మార్చి 14, 15 తేదీల్లో ఈ పుకార్లు తీవ్రరూపం దాల్చడంతో ప్రధాని కార్యాలయం రంగంలోకి దిగింది. టర్కీకి చెందిన వార్తా సంస్థ 'అనడోలు ఏజెన్సీ' ఈ విషయంపై స్పష్టత ఇచ్చింది. "ఇది ఫేక్ న్యూస్, ప్రధాని క్షేమంగా ఉన్నారు" అని తేల్చిచెప్పింది.

కాగా, నెతన్యాహు చేతికి ఆరు వేళ్లు ఉన్నట్లు కనిపించడం కెమెరా యాంగిల్, చేతి కదలిక, నీడల వల్ల ఏర్పడిన దృష్టిభ్రమ (ఆప్టికల్ ఇల్యూజన్) మాత్రమేనని, అది ఏఐ జనరేటెడ్ వీడియో కాదని ఫ్యాక్ట్-చెకర్స్ విశ్లేషించి తేల్చారు.

## తిరుమలలో కట్టెల పొయ్యిపై వంటలు

**మొదటి పేజి తరువాయి..**

వినియోగించడం ప్రారంభించి భక్తులకు భోజన సౌకర్యం కల్పిస్తున్నారు.

**కట్టెల పొయ్యిలపై అన్నప్రసాదం తయారీ**

ప్రస్తుతానికి అన్నదాన విభాగంలో రెండు పెద్ద కట్టెల పొయ్యిలను ఏర్పాటు చేసినట్లు ఈవో భద్రాజీ తెలిపారు. గ్యాస్ సరఫరా సాధారణ స్థితికి వచ్చే వరకు వీటి ద్వారానే వంటలు కొనసాగిస్తామని ఆయన వెల్లడించారు. అవసరమైతే భక్తుల రద్దీని బట్టి మరిన్ని పొయ్యిలను అందుబాటులోకి తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు.

**అధికారుల విన్నపం మరియు భవిష్యత్ ప్రణాళిక**

గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఆలయానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు విన్నవించినట్లు ఈవో తెలిపారు. పవిత్ర క్షేత్రానికి వచ్చే భక్తులకు అన్నప్రసాదం అందించడంలో ఎటువంటి ఆలస్యం జరగకూడదన్నదే తమ ముఖ్య ఉద్దేశమని వారు చెప్పారు. పరిస్థితులను బట్టి అన్నదాన విభాగాన్ని మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన చికెన్ ధరలు


**మొదటి పేజి తరువాయి..**

ఫారాల నుండి సరఫరా సరిగ్గా అందకపోవడమే ఈ ధరల పెరుగుదలకు ప్రధాన కారణం. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ స్థాయిలో రేట్లు పెరగడంపై సామాన్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ఆదివారం ఎఫెక్ట్ మరియు మార్కెట్ పరిస్థితి**

సాధారణంగా ఆదివారం రోజున చికెన్ వినియోగం ఎక్కువగా ఉంటుంది కాబట్టి రేట్లు మరింత పెరిగే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో కూడా కిలో ధర 320 రూపాయల మార్కును దాటేసింది. రానున్న రోజుల్లో ఎండలు ఇలాగే ఉంటే ధరలు ఇంకా పెరగవచ్చని వ్యాపారులు అంచనా వేస్తున్నారు.

## గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో కార్మికులకు సమగ్ర అందజేత



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మార్చి 15,( చట్టం బ్యూరో) :** ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలి లో భాగంగా 99 రోజుల ఆక్షన్ ప్లాన్ షెడ్యుల్ ప్రకారం గౌరవ సర్పంచ్ మరియు పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామపంచాయతి పారిశుద్ధ్య సిబ్బందికి ఆరోగ్య పరిక్షలు చేపించి యునిఫామ్, పండ్లు ఫలాలు మరియు సానిటేషన్ సామాగ్రి అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొంగాని అశోక్ గౌడ్, ఉప సర్పంచ్ చంద్రగిరి అశోక్, వార్డు సభ్యులు చంద్రగిరి వెంకటేష్, బొంగాని శ్రావణ్ కుమార్, అక్కనపల్లి మధుకర్, వివిధ సంఘాల నాయకులు చిలుముల రమేష్, గంగాధర వెంకటరమణ, ఎర్ర గంగయ్య, కొట్టేపల్లి అనిల్, మహిళా సంఘాల కో ఆర్డినేటర్, ఆశ , అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ సెమినార్




**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మార్చి 15,( చట్టం బ్యూరో) :** నేడు డాక్టర్ బి. ఆర్. అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయము ప్రాంతీయ సంన్వయకేంద్రం కరీంనగర్ ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కోటా విద్యాసంస్థల సౌజన్యంతో ఇండియన్ కల్చర్ అండ్ ఫోక్ ట్రెడిషన్స్ లిటరరీ ఫ్లిక్షన్స్ అండ్ పెడగాజికళ్ అప్రోచెస్ ఇన్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్స్ అనే అంశం పై జాతీయ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు దీ=ూాఖ పరీక్షల విభాగ నియంత్రణ అధికారి డా. బి. శ్రీనివాస్ ముఖ్య అతిధి గా, విశ్వవిద్యాలయ ఆంగ్లవిభాగాధిపతి డా. కిషోర్ కుమార్ రెడ్డి ఈ సదస్సుకు కీలకోపన్యాసకులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ సమన్వయ కేంద్రం ముఖ్య అధికారి ఎం. సత్యప్రకాశ్ , కోటా విద్యాసంస్థల ప్రతినిధి సుదర్శన్, ప్యారడైజ్ విద్యాసంస్థల చైర్మెన్ పాతిమారెడ్డి, తాళ్లపెల్లి అశోక్, సదస్సు కన్వీనర్ ఏం. వెంకట్ రెడ్డి, సదస్సు కో కన్వీనర్ సీనియర్ అధ్యాపకులు పరుశరామ రావు , కన్నం రమేష్, బి. రాజు, విక్టోరియా రాణి, నాగజ్యోతి, అరుంధతి, కే.రాములు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో ప్రధాన సమస్యలు అజెండా కావాలి!

**మొదటి పేజి తరువాయి..**

కావాల్సిందేముంది. అయితే ఇది ఎంతవరకు సాధ్యమో ఆలోచించాలి. మూసీలో ఉన్న శ్మశాన వాటికలు, పక్కను ఉన్న ప్రార్థనా మందిరాలు తొలగంచకుండా ముందుకు సాగడం కష్టం.బాపూఘాట్ నుంచి గౌరెల్లి వరకు 200 మీటర్ల వెడల్పుతో విస్తరించనున్న నదికి రెండువైపులా హోటళ్లు, రెస్టారెంట్లు, వినోద కేంద్రాలు, రాత్రి మార్కెట్లతో జిగేల్ మనిపించేందుకు రేవంత్ సర్కార్ రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు ఇచ్చిన మూసీ సుందరీకరణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చూస్తే అద్భుతంగా ఉంది. కొత్త చరిత్రను లిఖించేందుకు పరీవాహకంలోని నిరుపేదలంతా తమ ఇండ్లు త్యాగం చేయాలని పిలుపు నిచ్చింది. ఈ క్రమంలో ఇక్కడ నివిస్తున్న పేదలు కావచ్చు, ఆక్రమణదారులు కావచ్చు వారిని తరిలిస్తే ప్రత్యామ్నాయ స్థలాలు చూపాలి. భూములు, ఇండ్లు కోల్పోతున్న బాధితుల గోడు పట్టించుకోవాలి. ప్రాజెక్టు సమగ్రంగా ముందుకు సాగేందుకు పర్యావరణవేత్తలు, మేధావుల సలహాలు తీసుకుని సాగాలి.పెట్టుబడులు రాబట్టి నైట్ మార్కెట్‌తో మూసీ పరీవాహకాన్ని రియల్ వ్యాపారంతో కూడిన ఆర్థిక కేంద్రంగా మార్చేందుకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందన్న ఆరోపణలపై గట్టిగా సమాధానం ఇవ్వాలి. జంట జలాశయాల నుంచి గౌరెల్లి వరకు 55 కిలోమీటర్ల మూసీ సుందరీకరణకు నది రెండువైపులా బఫర్‌జోన్ వరకు కూల్చివేసే ఇండ్లు, నిర్మాణాలపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి. ముందుగా వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. వారికి కొత్తగా ఇళ్లు కట్టి ఇవ్వాలి. మూసీ ప్రాజెక్టుకు మొత్తంగా 3 వేలకు పైగా ఎకరాలు సేకరించి, 10,017 ఇండ్లే కూల్చివేయనున్నట్టు ప్రభుత్వం 2025, డిసెంబర్‌లో గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. కేసీఆర్ ప్రభుత్వం మూసీ ప్రక్షాళన కోసం ఏటా ఐదు టీఎంసీల గోదావరి జలాలను జంట జలాశయాలకు తరలించాలనే ప్రణాళిక వేసింది. కాంగ్రెస్ మల్లన్నసాగర్ నుంచి 20 టీఎంసీలు తరలించి అందు లో 15 టీఎంసీలను నగర తాగునీటి కోసం, మిగిలిన ఐదు టీఎంసీలు మూసీ ప్రక్షాళనకు మళ్లిస్తామని చెప్పింది. ఆ మేరకు టెండర్లు పూర్తి చేసి పనులు కూడా అప్పగించింది. కానీ అది అమల్లోకి రాలేదు. సరికదా కాళేశ్వరంతో భారీగా దోపిడీ ప్రాజెక్ట్ తెరముందుకు వచ్చింది. ఇప్పుడది గుదిబండగా మారింది. మూసీ సుందరీకరణ పేరిట సర్కార్ బఫర్ జోన్‌ను కూడా చెరపట్టేందుకు సిద్ధమైందని పీపీటీలో తేలింది. మూసీ బఫర్ జోన్ పరిధిలోనే మధు పార్క్ రిడ్జ్ అపార్ట్‌మెంట్ ఉన్నదనీ, ఈ భవనమే అక్రమమని, దాన్ని ఖాళీ చేయాలని సర్కార్ చెప్తున్నది. అదే బఫర్ జోన్‌లో భారీ నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించింది. మూసీ మధ్యలోనే గాంధీ సరోవర్ పేరిట అతిపెద్ద టవర్, ఇతర భవనాలు కట్టనున్నట్టు పీపీటీ ద్వారా స్పష్టమైంది. ప్రాజెక్టు విషయంలో మధు రిడ్జ్ అపార్ట్‌మెంట్‌కు వర్తించిన బఫర్ జోన్ నిబంధనలు, రివర్ బెడ్‌లోనే కడుతున్న భారీ నిర్మాణాలకు, పక్కనే ఉండే భారీ రాట్నం, 20 అంతస్తుల్లో నిర్మించే భవనాలకు వర్తించవా? అని నిపుణులు ప్రశ్నిస్తున్నారు. అలాగే నార్సింగ్‌లో కడుతున్న బహుళ అంతస్తు మూసీలోనే ఉన్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ఆందోళనలు చేశారు. కవిత ఇక్కడ ధర్నా కూడా చేపట్టారు. ఇవన్నీ కూడా చర్చించాల్సిన అంశాలు. ప్రభుత్వం దాపరికం లేకుండా అన్ని విషయాలు అసెంబ్లీ ముందు పెట్టాలి. సమగ్రంగా చర్చించాలి. వీటికి సమాధానం కూడా చెప్పాలి.

# యుద్ధం ఎఫెక్ట్.. ఇంటర్ పరీక్షలను రద్దు చేసిన సీబీఎస్ఈ

**మొదటి పేజి తరువాయి..**

విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని కేంద్ర మాధ్యమిక విద్యా బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. పశ్చిమాసియాలోని పలు దేశాలు, గల్ఫ్ దేశాల్లో జరగాల్సిన ఇంటర్మీడియట్ పరీక్షలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది.

**మార్చి 15న అధికారిక సర్క్యులర్ జారీ**

వాస్తవానికి మార్చి 16 నుంచి ఏప్రిల్ 10వ తేదీ మధ్య ఈ పరీక్షలు జరగాల్సి ఉంది. అయితే, ప్రస్తుతం అక్కడ నెలకొన్న ఉద్రిక్త వాతావరణం ఏ క్షణంలోనైనా ప్రమాదకరంగా మారే అవకాశం ఉండటంతో, విద్యార్థుల క్షేమమే ప్రాధాన్యతగా బోర్డు ఈ చర్య తీసుకుంది. దీనికి సంబంధించి మార్చి 15న సీబీఎస్ఈ ఒక అధికారిక సర్క్యులర్‌ను విడుదల చేస్తూ పూర్తి వివరాలను వెల్లడించింది.

ఈ మేరకు జదీూజు గుర్తింపు పొందిన బహ్రెయిన్, ఇరాన్, కువైట్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియా అలాగే యూఏఈ లోని పాఠశాలల్లో ఇంటర్ పరీక్షలను రద్దు చేస్తున్నట్లు తెలిపింది.ఇంతకుముందు ఇంటర్ పరీక్షలకు సంబంధించిన కొన్ని పరీక్షలను సీబీఎస్ఈ రద్దు చేసిన విషయం తెలిసిందే. మార్చి 1, 3, 5 తేదీల్లో ఈ పరీక్షలకు సంబంధించిన సర్క్యులర్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం ఆ పరీక్షలపై ఉన్న రద్దు అంశం అలాగే కొనసాగుతుందని తాజాగా సీబీఎస్ఈ స్పష్టం చేసింది.

**విద్యార్థుల భద్రత దృష్ట్యా**

ఈ మేరకు సీబీఎస్ఈ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ సన్యమ్ భరద్వాజ్ పేర్కొన్నారు.పరీక్షలు రద్దు అయిన దేశాల్లో త్వరలోనే కొత్త తేదీలు ప్రకటిస్తామని.. ఆ తర్వాత ఫలితాల కోసం ప్రత్యేక తేదీలను కేటాయిస్తామని బోర్డు స్పష్టం చేసింది. అయితే తాజాగా సీబీఎస్ఈ బోర్డు తీసుకున్న నిర్ణయం గల్ఫ్ దేశాల్లోని అనేకమంది విద్యార్థులపై ప్రభావం పడనుంది. అయితే విద్యార్థుల భద్రత దృష్ట్యా బోర్డు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# నేటి నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు..

**మొదటి పేజి తరువాయి..**

నిర్ణయించింది. సభా ప్రాంగణంలో ప్రతిష్ఠించనున్న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం కూడా రేపు జరగనుంది.

బడ్జెట్ మరియు కీలక అంశాలు

రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఈ నెల 20వ తేదీన అసెంబ్లీలో వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. ఈ సమావేశాల్లో ప్రధానంగా మూసీ నది ప్రక్షాళన, గిగ్ వర్కర్ల రక్షణ కోసం కొత్త చట్టం మరియు విద్యా విధానంలో మార్పులపై సుదీర్ఘ చర్చలు జరగనున్నాయి. అలాగే సాగునీటి ప్రాజెక్టులైన కాళేశ్వరం వంటి అంశాలపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగే అవకాశం ఉంది. ప్రజా సమస్యలపై స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ సెషన్స్ సిద్ధం చేసింది.

**కేసీఆర్ హాజరవుతారా?**

బీఆర్ఎస్ అధినేత మరియు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ సమావేశాలకు హాజరవుతారా లేదా అన్నది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. గతంలో ఆయన కేవలం సభ ప్రారంభ రోజున మాత్రమే కనిపించేవారు, కానీ ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఆయన రాకపై ఇంకా స్పష్టత రాలేదు. ప్రతిపక్ష హోదాలో బీఆర్ఎస్ నేతలు విగ్రహ రూపకల్పన వంటి అంశాలపై ఇప్పటికే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సభలో కేసీఆర్ అడుగుపెడితే చర్చలు మరింత వాడిగా జరిగే అవకాశం కనిపిస్తోంది.

## బాబ్ ఎల్-మాండెబ్ జలసంధి మూసివేతకు హౌతీల ప్లాన్

**మొదటి పేజి తరువాయి..**




వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయే ప్రమాదం ఉంది.

ఒకవేళ బాబ్ ఎల్-మాండెబ్ మూతపడితే, ఆసియా మరియు యూరప్ మధ్య ప్రయాణించే నౌకలు ఆఫ్రికా ఖండాన్ని చుట్టుముట్టి సుదీర్ఘ మార్గంలో ప్రయాణించాల్సి ఉంటుంది. దీనివల్ల రవాణా సమయం అదనంగా 10 నుండి 15 రోజులు పెరుగుతుంది. ఫలితంగా షిప్పింగ్ ఛార్జీలు పెరగడమే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఇంధన కొరత ఏర్పడి నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకవచ్చు. ఇది అంతర్జాతీయ స్థాయిలో పెను ఆర్థిక సంక్షోభానికి దారితీస్తుందని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## భారత పౌరులు మాకు మద్దతు ఇవ్వాలి: ఇరాన్

**మొదటి పేజి తరువాయి..**

వ్యూహాత్మక మరియు దౌత్య సంబంధాలను కొత్త శిఖరాలకు తీసుకెళ్లడమే ఆయన ప్రధాన లక్ష్యమని వెల్లడించారు.

**న్యాయం వైపు నిలబడాలని పిలుపు**

"భారత పౌరులు మాకు మద్దతు ఇవ్వాలి. న్యాయం వైపు నిలబడాలి. ఎందుకంటే గాంధీ పుట్టిన ఈ నేలలో న్యాయం, విజ్ఞానం, సంస్కృతి, నాగరికతలు వెలిశాయి" అని ఆయన పేర్కొన్నారు.

## నేడు ఐదు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్ విడుదల

**మొదటి పేజి తరువాయి..**

ఎన్నికల సంఘం మీడియా సమావేశం నిర్వహించి ఎన్నికల తేదీలను ప్రకటించనుంది. ఈ ప్రకటన వెలువడిన వెంటనే, ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో తక్షణమే 'ఎన్నికల ప్రవర్తనా నియమావళి' అమల్లోకి వస్తుంది. దీనివల్ల ప్రభుత్వాలు కొత్త పథకాలను ప్రకటించడం లేదా ఓటర్లను ప్రభావితం చేసే నిర్ణయాలు తీసుకోవడంపై ఆంక్షలు విధించబడతాయి.

ఇప్పటికే ఆయా రాష్ట్రాల్లో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ప్రధాన పార్టీలన్నీ అభ్యర్థుల ఎంపిక మరియు మేనిఫెస్టోల తయారీలో నిమగ్నమయ్యాయి. భారీ బహిరంగ సభలు, రోడ్ షోలతో ప్రచారం ఇప్పటికే హోరెత్తుతోంది. దేశవ్యాప్తంగా ఆసక్తి రేపుతున్న ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు జాతీయ రాజకీయాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉండటంతో అందరి కళ్లు నేడు వెలువడనున్న షెడ్యూల్‌పైనే ఉన్నాయి.

## ఉక్రెయిన్‌కు ఇరాన్ వార్నింగ్: 'షాహెద్' డ్రోన్ల కూల్చివేతపై ఆగ్రహం!

**మొదటి పేజి తరువాయి..**

ఇబ్రహీం చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయంగా కలకలం రేపుతున్నాయి. తమ శత్రు దేశాలకు సహకరిస్తోన్న ఉక్రెయిన్‌ను నేరుగా లక్ష్యం చేసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ పరిణామం రష్యా-ఉక్రెయిన్ మరియు పశ్చిమాసియా యుద్ధాలను ఒకే గొడుగు కిందకు తెచ్చే ప్రమాదం ఉందని రాజకీయ విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**మా డ్రోన్లనే కూల్చుతారా?**

ఉక్రెయిన్ ప్రస్తుతం ఇజ్రాయెల్‌తో చేతులు కలిపి తమకు వ్యతిరేకంగా పనిచేస్తోందని ఇరాన్ ఆరోపిస్తోంది. ముఖ్యంగా ఇరాన్ తయారీ 'షాహెద్' డ్రోన్లను కూల్చివేయడానికి ఉక్రెయిన్ సాంకేతిక మరియు వ్యూహాత్మక సహాయాన్ని ఇజ్రాయెల్‌కు అందిస్తోందని ఇబ్రహీం పేర్కొన్నారు. ఈ చర్యను యుద్ధంలోకి నేరుగా ప్రవేశించడంగానే పరిగణిస్తామని, అందుకే ఉక్రెయిన్ భూభాగం మొత్తాన్ని తాము టార్గెట్ చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

ఇప్పటికే రష్యాతో యుద్ధం చేస్తున్న ఉక్రెయిన్‌కు, ఇప్పుడు ఇరాన్ రూపంలో మరో ముప్పు పొంచి ఉంది. ఇరాన్ తన డ్రోన్ మరియు క్షిపణి పరిజ్ఞానాన్ని ఉక్రెయిన్ భూభాగంపై ప్రయోగించే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. ఇదే జరిగితే, ప్రపంచవ్యాప్తంగా అగ్రదేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగి, ఇది మూడవ ప్రపంచ యుద్ధానికి దారితీస్తుందా అనే భయాలు వ్యక్తమవుతున్నాయి.

## తెలుగు రాష్ట్రాల్లో నేటి నుంచి ఒంటిపూట బడులు

**మొదటి పేజి తరువాయి..**

7.45 నుండి మధ్యాహ్నం 12.30 వరకు తరగతులు నిర్వహిస్తారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా ప్రభుత్వం శాఖ ఈ నిర్ణయం తీసుకుంది

**ఏపీ మరియు తెలంగాణ సమయాలు**

ఆంధ్రప్రదేశ్‌లో ఉదయం 7.45 గంటలకే క్లాసులు మొదలవుతాయి. అటు తెలంగాణలో ఉదయం 8.00 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పాఠశాలలు నడుస్తాయి. ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలన్నింటికీ ఈ నిబంధనలు వర్తిస్తాయని అధికారులు స్పష్టం చేశారు.

**భోజనం మరియు ఇంటికి వెళ్లే సమయం**

స్కూల్ ముగిసిన వెంటనే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించి ఇంటికి పంపిస్తారు. విద్యార్థులు ఎండ బారిన పడకుండా ఉండేందుకు ఈ ఏర్పాటు చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల సమయాలను బట్టి జాగ్రత్తలు తీసుకోవాలని విద్యా శాఖ సూచించింది.

## పోలవరం పనుల కోసం నిధులంంంయి విడుదల!

**మొదటి పేజి తరువాయి..**

కేంద్రం సానుకూలంగా స్పందించింది.

**పోలవరం పనుల కోసం 1,508 కోట్ల విడుదల!**

ఈ నిధుల వినియోగానికి సంబంధించి స్పష్టమైన ప్రణాళికను సిద్ధం చేశారు. విడుదలైన మొత్తం 1,508 కోట్లలో, 500 కోట్లను ప్రాజెక్టు ప్రధాన నిర్మాణ పనుల కోసం కేటాయించారు. మరో 500 కోట్లను ముంపు బాధితుల పునరావాసం మరియు సహాయక చర్యల కోసం వెచ్చించనున్నారు. మిగిలిన 508 కోట్లను ప్రాజెక్టుకు సంబంధించిన ఇతర అత్యవసర అవసరాలకు ఉపయోగించనున్నట్లు తెలుస్తోంది.

కేంద్రం నుంచి ఈ అడ్వాన్స్ నిధులు అందడంతో ప్రాజెక్టు పనులకు ఆర్థిక అడ్డంకులు తొలగిపోయాయి. ముఖ్యంగా వరదలు రాకముందే కీలక పనులను పూర్తి చేయాలని భావిస్తున్న ఏపీ ప్రభుత్వానికి ఈ నిధుల విడుదల పెద్ద ఊరటనిచ్చింది. బడ్జెట్‌లో కేటాయించిన ?5,936 కోట్లలో భాగంగానే ఈ నిధులు విడుదలైనప్పటికీ, పనుల ఆవశ్యకత దృష్ట్యా కేంద్రం ముందుగానే గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం విశేషం.

# వయోజన విద్య పరీక్షలు నిర్వహించిన రాజశేఖర్

**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం మార్చి 15 చట్టం ప్రతినిధి :** అక్షర ఆంధ్ర ఉల్లాస్ వయోజన విద్యా పరీక్షలు విజయవంతం డిఆర్డిఏ ఏపీఎం దయాల రాజశేఖర్. ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలంలో 2,400 మంది అభ్యాసకులు అక్షరాంధ్ర ఉల్లాస్ వయోజన విద్య పరీక్షలు రాశారని దయాల రాజశేఖర్ తెలిపారు. ఈరోజు వట్టిగుడిపాడు, ఈదులగూడెం గ్రామాలలో వీరాా స్కూల్స్ లో ఫైనల్ పరీక్షలు రాస్తుండగా స్కూల్స్ ని విజిట్ చేసి,పరీక్షల ను పరిశీలించారు. ఏపిఎం దయాల రాజశేఖర్ మాట్లాడుతూ ఆగిరిపల్లి మండలంలో అక్షరాంధ్ర ఉల్లాస్ వయోజన విద్య కార్యక్రమం కింద అక్షరాస్యత శిక్షణ పూర్తి చేసిన 2400 మంది డిఆర్డిఏ మహిళలు ఈ పరీక్షలు రాస్తున్నారని అందుకోసం 19 సచివాలయం లలో 19 వీరాా పాఠశాలలు గుర్తించి,పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేయడం జరిగిందని,ఈ పరీక్షలను నిర్వహించేందుకు ఇన్విజిలేటర్స్ గా




అంగన్వాడి టీచర్లను జిల్లా కలెక్టర్ గారు ఎంపిక చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ పరీక్షలు ఆదివారం ఉదయం పది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జరిగాయని 2400 మంది కి 2391 మంది డిఆర్డిఏ మహిళ లెర్నర్స్ పరీక్షలు రాశారని తెలియజేశారు. పరీక్ష మొత్తం 150 మార్కులకు జరిగిందని తెలియజేశారు.50 మార్కులు చదవడం,50 మార్కులు రాయడం,50 మార్కులు గణితం కలిపి మొత్తం 150 మార్కులకు పరీక్ష ప్రశ్నాపత్రంలో ఉంటాయని తెలియజేశారు ఈ పరీక్షల్లో ఒక్కొక్క విభాగంలో 17 మార్కులు పాస్ మార్కులుగా నిర్ణయించడం జరిగింది అని తెలియజేశారు. వీరితోపాటు డ్వామా ద్వారా 1109 మంది పురుషులకు కూడా పరీక్షలు నిర్వహించినట్లు,99.62% హాజరు నమోదైనట్లు ఏపీఎం దయాల రాజశేఖర్ తెలిపారు. కొన్ని గ్రామాలలో కొన్ని స్కూళ్లను అగిరిపల్లి ఎంఈఓ 2 శ్రీ ఆనంద్ బాబు గారు కూడా ఈ పరీక్షా కేంద్రాలను విసిట్ చేసి, పరీక్షల విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈదులగూడెం వెల్ఫేర్ అసిస్టెంట్ వా. రామకృష్ణ,వట్టికూడుపాడు వెల్ఫేర్ అసిస్టెంట్ బి గోవింద్, అంగన్వాడీ టీచర్లు ముల్లంగి వనజాక్షి, దేవరపల్లి సుభాషిని, ఎం రత్నకుమారి,కె లలిత కుమారి, ఎన్ మమతారాణి,బి ప్రశాంతి మరియు వట్టిగుడుపాడు గ్రామ సమైక్య అధ్యక్షురాలు శ్రీమతి ఎం దుర్గా కళ్యాణి,వివోఏలు సుప్రజ,అనంతలక్ష్మి,మల్లేశ్వరి మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు పి.నాగేశ్వరరావు ఎన్.ఆదికేశవులు పాల్గొన్నారు.

# రాంపల్లి డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం...







**రాంపల్లి,15 మార్చ్ (చట్టం) :** రాంపల్లి డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో నివసిస్తున్న 6240 కుటుంబాల ప్రజల ఆరోగ్య సంక్షేమం కోసం ఆర్ ఆర్ ఆర్ టి ఆర్ వి సోషల్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

ఈ వైద్య శిబిరాన్ని ప్రజల సంక్షేమ సంఘం ఆర్ ఆర్ ఆర్ టి ఆర్ వి సోషల్ వెల్ఫేర్ ఫౌండేషన్, సిఐటియు, నవోదయ కీసర మరియు శ్రీకార హాస్పిటల్ సంయుక్తంగా నిర్వహించాయి. శిబిరంలో కంటి పరీక్షలు, డెంటల్ పరీక్షలు, ఆర్థోపెడిక్ పరీక్షలు, ఈసీజీ టెస్టులు మరియు సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే అవసరమైన వారికి ఉచితంగా మందులు కూడా పంపిణీ చేశారు.

ఈ ఉచిత వైద్య శిబిరంలో రాంపల్లి డబుల్ బెడ్‌రూమ్ కాలనీలోని 250 మందికి పైగా ప్రజలు పాల్గొని వైద్య సేవలను పొందారు. ప్రస్తుతం వైద్య సేవలు మరియు మందులు ఖరీదైనవిగా మారుతున్న నేపథ్యంలో, సామాన్య ప్రజలకు సహాయం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన డాక్టర్లు, వాలంటీర్లు మరియు అన్ని సంస్థలకు ఆర్ ఆర్ ఆర్ టి ఆర్ వి సోషల్ వెల్ఫేర్ ఫౌండేషన్ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# నేటి నుండి రైతన్నా మీకోసం సర్వే



**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం మార్చి 15 చట్టం ప్రతినిధి :** రాబోయే ఖరీఫ్ సీజన్లో సాగు విధానాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఈ నెల 16 వ తేదీ నుండి 25 వ తేదీ వరకు పది రోజులపాటు రైతన్నా మీ కోసం కార్యక్రమం జరుగుతుందని ఆగిరిపల్లి మండల వ్యవసాయాధికారిణి జీ. భవాని తెలియ చేశారు. మండలము లోని అన్ని రైతు సేవా కేంద్రముల పరిధి లో గ్రామ వ్యవసాయ ఉద్యాన సహాయకులు రానున్న ఖరీఫ్ సీజన్లో సాగు విధానాలను రైతులకు తెలియచేసి, వర్షాభావం, ఎండా తీవ్రత ఎక్కువగా వున్నా పరిస్థితులలో నేల, నీరును సంరక్షించే వివిధ ప్రకృతి వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పించి, రైతన్నా మీకోసం సర్వే ను నిర్వహించి ప్రతి రైతు యొక్క వివరములు యాప్ లో నమోదు చేస్తారని తెలియచేసారు.

# చుండూరు వారి సేవలు శ్లాఘనీయం



**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం మార్చి 15 చట్టం ప్రతినిధి :** చుండూరి కోటయ్య-రామశేషమ్మ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో 15 కృత్రిమ కాళ్ళ అమరిక. గుంటూరు కు చెందిన చుండూరి కోటయ్య-రామశేషమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహకారంతో మండలం లోని తోటపల్లి లో గల హీల్ కృత్రిమ అవయవ కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ లోని వివిధ జిల్లాలకు చెందిన 15 మంది దివ్యాంగులకు కృత్రిమ కాళ్ళను అమర్చడం జరిగిందని హీల్ సిఈఓ కూరపాటి అజయ్ కుమార్ తెలిపారు.

పుట్టుకతో గాని ప్రమాదం వల్ల గాని శరీర అవయవాలు కోల్పోయిన దివ్యాంగులకు హీల్ కృత్రిమ అవయవ కేంద్రం ద్వారా అందజేస్తున్న హైటెక్ కృత్రిమ కాళ్లు తక్కువ బరువు కలిగి ఎక్కువ కాలం మన్నుతాయన్నారు. చుండూరి కోటయ్య చారిటబుల్ ట్రస్ట్ ఇప్పటి వరకు హీల్ కృత్రిమ అవయవ కేంద్రం ద్వారా 97 మంది దివ్యాంగులకు 102 కృత్రిమ కాళ్ళు అందచేశారని తెలిపారు. వీరిలో 5గురు రెండు కాళ్ళు పోగొట్టుకున్నారన్నారు.

**ఆర్థిక సహాయం అందచేసిన చుండూరు**

మధుసూదనరావు,బుజ్జమ్మ లను ఆయన అభినందించారు. హీల్ సంస్థ తరపున ఇప్పటివరకు 887 కృత్రిమ కాళ్ళను అందచేశామన్నారు.

ఈ కార్యక్రమం లో ప్రముఖ వైద్యులు డా. చుండూరి. కృష్ణబాబు (అమెరికా), ప్రముఖ సంఘ సేవకులు కాకర్ల శంకర రావు, కృష్ణ మోహన్, కార్యదర్శి తాతినేని లక్ష్మీ, హీల్ బోర్డు డైరెక్టర్లు పిన్నమనేని ధనప్రకాష్, మలినేని రంగప్రసాద్, యలమంచిలి బాలాజీ సీనియర్ టెక్నీషియన్ కె.చిన్నా కృత్రిమ అవయవ కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన మీడియా కార్యవర్గం



**కొడిమ్యాల, మార్చి15(చట్టం) :** చొప్పదండి నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్ కార్యవర్గ సభ్యులు, యూనియన్ సభ్యులు ఆదివారం చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే నూతనంగా ఏర్పడిన ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్ కార్యవర్గ సభ్యులను అభినందించి మాట్లాడుతూ..ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే మీడియా ప్రతినిధులు సమాజానికి కీలకమైన సేవ అందిస్తున్నారన్నారు. యూనియన్ కార్యవర్గం ఐక్యంగా పనిచేస్తూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్ అధ్యక్షులు బొక్కెన కృష్ణకుమార్, గౌరవ అధ్యక్షులు మేడి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి అల్లావుద్దీన్, ఉపాధ్యక్షులు, కోశాధికారి, కార్యవర్గ సభ్యులు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# హీల్ సంస్థ ఆత్మీయ స్పర్శతో గృహస్తురాలైన అనాధ



పెంచిన తల్లితండ్రులు ఇరువురూ మరణించడంతో అనాధగా మారిన దొడ్డగళ్ల నాగశ్రీ అనే బాలికను 2016 వ సంవత్సరంలో విజయవాడ డిప్యూటీ మేయర్ గోగుల రమణ హీల్ పారడైజ్ లో చేర్పించారు. అనాధ బాలికను అక్కున చేర్చుకున్న హీల్ సంస్థ ఆమెను హార్టికల్చర్ పాలిటెక్నిక్ చదివించింది. బ్యూటిషియన్ కోర్సు నేర్పించింది. అంతే కాక డిగ్రీ కూడా పూర్తి చేయించింది. పెళ్ళి వయస్సుకు వచ్చిన ఆమెకు ఈ రోజు ఆగిరిపల్లి శ్రీ శోభనాచల లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో ఘనంగా వివాహం జరిపించింది. తాను ఇష్టపడిన తెలంగాణ రాష్ట్రం, మహబూబ్ నగర్ కు చెందిన కుమ్మరి ఆంజనేయులు కి ఇచ్చి ఘనంగా వివాహం జరిపించారు. ఈ వివాహన్ని హీల్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. కోనేరు సత్యప్రసాద్, డా. కోనేరు ఉష ల ఆశీర్వాదంతో హీల్ కార్యదర్శి తాతినేని లక్ష్మి, హీల్ డైరెక్టర్లు పిన్నమనేని ధనప్రకాష్, మలినేని రంగప్రసాద్, యలమంచిలి బాలాజీ, హీల్ సిఈఓ కూరపాటి అజయ్ కుమార్, అమెరికా కు చెందిన ప్రముఖ వైద్యులు చుండూరి కృష్ణబాబు, ప్రముఖ సంఘ సేవకులు కాకర్ల శంకర రావు, కృష్ణమోహన్, చుండూరి మధుసూదనరావు, తోటపల్లి సర్పంచ్ అరేపల్లి శ్రీనివాసరావు తదితరులు వధూవరులను ఆశీర్వదించారు.

# ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్‌కు మాతృ వియోగం



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మార్చి 16 ,(చట్టం బ్యూరో) :** స్థానిక ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె రామకృష్ణ మాతృ మూర్తి శ్రీ మతి గోపాల రుక్మిణి 89 ఈ రోజు ఉదయం కరీంనగర్ లో అనారోగ్య సమస్య తో కన్ను మూశారు. గత ఏడాది గా ఆమె శ్వాస కోస వ్యాధి తో బాధ పడుతున్నారు. ఈ సందర్భంగా ప్రముఖులు సంతాపం తెలియజేశారు. సంతాపం తెలిపిన వారిలో ఉన్నత విద్యాశాఖ కమిషనర్ శ్రీమతి ఏ శ్రీ దేవసేన, జాయింట్ డైరెక్టర్లు ఆచార్య డిఎస్ఆర్ రాజేందర్ సింగ్, ఆచార్య పొడిల బాల భాస్కర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సంఘం అధ్యక్షులు ఆచార్య సంఘీ రమేష్ ఆచార్య హిమబిందు, టిజిసిజిటిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ఉన్నత విద్య జాక్ చైర్మన్ కడారు సురేందర్ రెడ్డి, టిజిసిటిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఈ బ్రిజేష్, కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, ఉప మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్ తెల్ల లక్ష్మీ రమేష్, కవి రచయితలు, నలిమెల భాస్కర్ , బుర్ర వెంకటేశ్వర్లు, గంప ఉమాపతి, వైరాగ్యం ప్రభాకర్ , నాగర్ కర్నూల్ జాయింట్ కలెక్టర్ జి వి శ్యామ్ ప్రసాద్ లాల్, తుమ్మల రమేష్ రెడ్డి, హుస్నాబాద్ ప్రిన్సిపాల్ బిక్ష పతి, కళాశాల ఏవో ఉమారాణి వైస్ ప్రిన్సిపల్ నితిన్ పాఠక్ టి రాజయ్య ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి నాగరాజు తదితరులు.

# విద్య, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి




**చొప్పదండి ఎమ్మెల్యే శ్రీ మేడిపల్లి సత్యం ; ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మార్చి 15 (చట్టం బ్యూరో) :** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ సూచన మేరకు చొప్పదండి శాసనసభ్యులు శ్రీ మేడిపల్లి సత్యం ని తపస్ సిరిసిల్ల జిల్లా శాఖ పక్షాన కలిసి పి ఆర్ సి రిపోర్టును వెంటనే తెప్పించి ఉద్యోగ ఉపాధ్యాయులకు వేతన సవరణ చేయాలని పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను వెంటనే ప్రకటించాలని మరియు ఉద్యోగ ఉపాధ్యాయులకు పెన్షన్లకు తీవ్ర జాప్యం జరుగుతున్న పెండింగ్ బిల్లు వెంటనే చెల్లించాలని సిపిఎస్ ను రద్దుచేసి ఓ పి ఎస్ ను అమలుపరచాలని గౌరవ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది మరియు జిల్లా శాఖ పక్షాన తపస్ డైరీని అందించి చిరు సత్కారం చేయడం జరిగింది. విద్య ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రభుత్వం కూడా ఆ దిశగా ప్రయత్నం చేస్తుందని గౌరవ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గసికంటే శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లెంకల జయ కృష్ణారెడ్డి, అరసనపెల్లి శ్రీనివాస్,రామస్వామి, శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్, తిరుపతి, నరేష్, తిరుపతి, పురుషోత్తం,సాయికుమార్,జీవన సాయి పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహా ఏర్పాటుకు విరాళం అందించిన బోడ వీరస్వామి నాయక్ .



**మహబూబాద్ జిల్లా/ కేసముద్రం /మార్చి/15 /చట్టం న్యూస్ :** మహబూబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలోని కాట్రపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు అదే గ్రామానికి చెందిన విద్యావంతుడు, ప్రస్తుతం మరిపెడలో లెక్చరర్ వృత్తిలో ఉన్న బోడ వీరస్వామి నాయక్ 5వేల రూపాయలు కాట్రపల్లి అంబేద్కర్ యువజన సంఘానికి విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటులో నన్ను కూడా భాగస్వామ్యుడిని చేసినందుకు సంతోషం వ్యక్తం చేసారు. అడిగిన వెంటనే లేదనుకుంటా తన వంతు సహాయంగా విగ్రహం ఏర్పాటుకు విరాళం అందించడంపై కాట్రపల్లి గ్రామ దళిత సంఘాల నాయకులు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అనాధకు అంగరంగ వైభవంగా పరిణయం



**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం మార్చి 15 చట్టం ప్రతినిధి :** అనాధలకు నీడనిచ్చే చెట్టుగా దివ్యాంగులకు తానన్నానంటూ బాసటగా నిలిచిన హీల్ పేరడైజ్ స్కూల్ మరొక శుభకార్యానికి ముందడుగు వేసింది. చిన్నతనం నుండి అనాధగా పెరిగి హిల్ పేరడైజ్ లోనే చదువుకుని అందులోనే ఉద్యోగం చేస్తున్న నాగశ్రీ అను యువతికి తెలంగాణ రాష్ట్రం మహబూబ్నగర్ జిల్లా మరియు మండలం బోయిన్పల్లి గ్రామ వాస్తవ్యుడు ఆంజనేయులతో ఆదివారం ఆగిరిపల్లి శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధి నందు ఘనంగా వివాహం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హీల్ కుటుంబ సభ్యులు కోనేరు సత్యప్రసాద్, కోనేరు ఉషారాణి పెళ్లి పెద్దలుగా వ్యవహరించి కన్యాదానం నిర్వహించారు .తదనంతరం హీల్ పేరడైజ్ స్కూల్ నందు పెళ్లి విందు జరిపి వివాహ తంతు ముగించారు. ఎన్నో సేవా కార్యక్రమాల్లో ముందుండి వేలమంది అనాధ విద్యార్థులకు విద్య నేర్పటమే కాకుండా కొన్ని వందల మంది దివ్యాంగులకు కృత్రిమ కాళ్లు అందజేయడంలో హిల్ పారడైజ్ స్కూలు ప్రశంసలు అందుకుంటుంది. అందులకు ప్రత్యేక బ్రెయిలీ పాఠశాలను నిర్వహిస్తున్న హీల్ పాఠశాల ఇతర రాష్ట్రాల ప్రజల మన్ననలు కూడా అందుకుంటుంది .దేశ విదేశాల దాతల సహకారంతో నిర్వహిస్తున్న హీల్ స్కూల్ ఆగిరిపల్లి మండలంలో ఉండటం గర్వకారణమని ప్రజలు వేనోళ్ళ కొనియాడుతున్నారు.

## ఎన్నికైన కౌన్సిలర్లకు రెడ్డి సంఘం వారి ఘన సన్మానం.




**మహబూబాబాద్ జిల్లా కేసముద్రం/ మార్చి/ 15 /చట్టం న్యూస్ :** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీలో కౌన్సిలర్లుగా ఎన్ను కోబడిన వేముల భారతి శ్రీనివాస్ రెడ్డి రావుల వినయ్ రెడ్డిలకు కేసముద్రం విలేజ్ రెడ్డి సంఘం ఘనంగా సన్మానం చేయడం జరిగింది. వక్తలు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు కేసముద్రం మున్సిపాలిటీ లో ఉన్న గ్రామాలను అభివృద్ధి పరచాలని. మీ సొంత వార్డులను కూడా అభివృద్ధి పరచాలని, కుల మత భేదం లేకుండా అందరికీ అందుబాటులో ఉండి మంచి పేరు సంపాదించుకోవాలని, ఇంకా ఉన్నత పదవులు పొందాలని రెడ్డి సంఘ పెద్దలు అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు ముదిరెడ్డి రగోతం రెడ్డి, కార్యదర్శి వంటేల ప్రభాకర్ రెడ్డి, పోలిపల్లి చిన్నారెడ్డి, పోలేపల్లి దేవి రెడ్డి పొదిల వెంకటరెడ్డి పొదిలి నరసింహారెడ్డి సంకపల్లి నారాయణరెడ్డి పోలేపల్లి నెహ్రూ రెడ్డి పాశం పుల్లారెడ్డి, సంపత్ రెడ్డి కొప్పుల వరుణ్ రెడ్డి పొదిలి ప్రతాప్ రెడ్డి ముఖ్యమైన రెడ్డి కుటుంబ సభ్యులురెడ్డి సంఘ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బింగి శ్రీకాంత్ యాదవ్ ముఖ్య అతిథిగా శివ దుర్గ నగర్ కాలనీ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం...



**మేడిపల్లి,15 మార్చ్ (చట్టం) :** ఘట్కేసర్ మండలం పరిధిలోని జీహెచ్ఎంసీ చెంగిచెర్ల డివిజన్లో ఉన్న శివ దుర్గ నగర్ కాలనీలో నూతన కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బింగి శ్రీకాంత్ యాదవ్ గారు హాజరై నూతన కమిటీ సభ్యులకు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గణేష్ పండిత్, వైస్ ప్రెసిడెంట్గా తుడి ప్రభాకర్, జనరల్ సెక్రటరీగా కట్ట ఎల్లెందర్ రెడ్డి, ట్రెజరర్గా దేవేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కమిటీ సభ్యులు కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్, బింగి పాపయ్య యాదవ్, బిఆర్ఎస్ అధ్యక్షుడు అంజి యాదవ్, మాజీ అధ్యక్షులు, శివ దుర్గ నగర్ కాలనీ కమిటీ సభ్యులు మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన బింగి శ్రీకాంత్ యాదవ్ గారు కాలనీ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. కొత్త కమిటీ సభ్యులు ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.

## క్లస్టర్ శిక్షణ శిబిరంలో పాల్గొన్న , పూజారి లక్ష్మీనారాయణ





**నార్పల మార్చి 15, (చట్టం) న్యూస్ :** విజయవాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఎమ్మెల్యే బండారు శ్రావణి మరియు ఆలం నరస నాయుడు వారి ఆదేశాల మేరకు నియోజకవర్గం నుంచి వచ్చినటువంటి క్లస్టర్ ఇన్చార్జిల శిక్షణా శిబిరంలో 18 మంది పాల్గొనడం జరిగింది ఈ శిక్షణ శిబిరంలో ఎమ్మెల్సీ చిరంజీవి గారు మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలుగు జాతి విశ్వజాతి గురించి రామకృష్ణ సాయి క్లస్టర్ ఇన్చార్జిల విధులు మరియు బాధ్యతలు వందర్ మహేష్ నాయుడు గారు కార్యకర్తల సంక్షేమం సి ఎం ఆర్ ఎఫ్ గురించి విజయ్ చంద్ర గారు పార్టీ కార్యక్రమాల గురించి దేవుని ఉమా గారు సూపర్ సిక్స్ పథకాల గురించి తెలుగు మహిళా అధ్యక్షురాలు ఏం శారదా దేవి సోషల్ మీడియా గురించి కోట అనిల్ కుమార్ గారు కాఫీ కబుర్లు గురించి తెల్ల రామయ్య గారు మల్లాద్రి గారు వీరందరూ కలుసుకొని శిక్షణ కార్యక్రమాలు విజయవంతం చేయడం జరిగింది

## అక్షరాంధ్ర పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన, ఉషారాణి



**నార్పల మార్చి 15, (చట్టం) న్యూస్ :** నార్పల మండలం నందు అక్షరాంధ్ర ఫైనల్ ఎగ్జామ్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన అడల్ట్ ఎడ్యుకేషన్ సూపర్వైజర్ ఉషారాణి కేంద్రాన్ని తనిఖీ చేయడం జరిగింది అదేవిధంగా ఆమె మాట్లాడుతూ100% అభ్యాసకులు హాజరు అగునట్లు చూడాలని నార్పల మండలం మొత్తము 2836 మంది అభ్యాసకులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే ఈ అక్షరాంధ్ర పరీక్షకు 100%అభ్యాసకులను పరీక్ష వ్రాసేటట్టు చేసి నార్పల మండలాన్ని అక్షరాస్యతలో ముందు ఉంచాలని కోరడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు, డిప్యూటీ ఎంపీడీవో శ్యామల ఏపీవో రాజా రమేష్ ఏపి, మ్, తిప్పమ్మ, మరియు సీసీలు టి ఏ లు సచివాలయం పేర్లు అంగన్వాడి వర్కర్లు తదితరులు పాల్గొన్నారు ,

# చేతి వృత్తిదారులకు చేయూత ఏది?

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 15,(చట్టం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో 25 లక్షల మంది చేతివృత్తులు చేస్తున్నారు. ప్రధానంగా బీసీలు మరియు ఎస్సీ, ఎస్టీ మైనారిటీలు వృత్తులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు వీరి వృత్తిలో ఆధునీకరణ తీసుకురావడం, ఉపాధి మెరుగుపరచడం కోసం రాష్ట్రంలో వృత్తుల ప్రాతిపదికన 11 కార్పొరేషన్ లు ఫెడరేషన్ లు కల్లుగీత, రజక, నాయి బ్రాహ్మణ, వడ్డెర, మేదర విశ్వబ్రాహ్మణ, కుమ్మరి, ఉప్పర, కృష్ణబలిజ, వాల్మీకి బోయ, బట్రాజ మరియు సంచార జాతుల వారికి ఎంబీసీ కార్పొరేషన్ లు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా కుల ప్రాతిపదికన మరొక 9 కార్పొరేషన్లు పెరిక, ముదిరాజ్, యాదవ, మున్నూరు కాపు,పద్మశాలి,మేర గంగపుత్ర, లింగాయత్, ఈ బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసింది. జాతీయస్థాయిలో ఫిషరీస్ ఫెడరేషన్, గొర్రెలు మేకల పెంపకం ఫెడరేషన్, చేనేత సహకార ఫెడరేషన్ లు ఉన్నాయి. వీటిని ఏ ఉద్దేశంతో ఏర్పాటు చేశారో అది ఆచరణలో అమలు కావడం లేదు. ఎన్నికల సందర్భంగా ఈ తరగతి ప్రజలను ఆకట్టుకోవడానికి మాత్రం రాజకీయ పార్టీలకు బాగా ఉపయోగపడుతున్నాయి.



కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికలలో అనేక వాగ్దానాలు చేసింది. కానీ ఏ ఒక్కటి నెరవేర్చలేదు. 2025-26 రాష్ట్ర బడ్జెట్ 3,04,965 కోట్ల లో కల్లుగీత సహకార సంస్థ కు 68 కోట్లు, మిగతా 19 సహకార సంస్థలకు 50 కోట్ల చొప్పున కేవలం 1018 కోట్లు, ఎంబీసీ కార్పొరేషన్ కు 400 కోట్లు మాత్రమే కేటాయించారు. నామ మాత్రపు బడ్జెట్ కేటాయింపులు చేసి ప్రభుత్వం చేతులు దులుపుకుంటున్నది. ఆ కేటాయించిన నిధులు కూడా ఖర్చు చేయడం లేదు.. వృత్తిదారుల ఉపాధి మెరుగుపరుచుటకు, అభివృద్ధికి చర్యలు తీసుకోవడం లేదు. ఇటీవల వృత్తి సంఘాల నేతలం రాష్ట్ర కార్పొరేషన్ లు, ఫెడరేషన్ లు సందర్శించాం. ఒక్క కల్లుగీత కార్పొరేషన్ కు మాత్రమే 17 కోట్లు విడుదలైనట్లు తెలిసింది. మిగతా 51 కోట్లు ఇవ్వాల్సి ఉంది. మిగతా సంస్థలకు ఇప్పటివరకు రూపాయి కూడా రాలేదు. మరొక 15 రోజులలో ఈ ఆర్థిక సంవత్సరం ముగుస్తుంది. బడ్జెట్ కేటాయింపులే తక్కువ చేశారు. అవి కూడా ఖర్చు చేయకపోవడం చూస్తే వృత్తిదారుల పట్ల ప్రభుత్వ వైఖరి అర్థం చేసుకోవచ్చు. డబ్బులు లేకపోవడంతో ఆఫీసులో సిబ్బంది ప్రభుత్వ ఖజానా వైపు ఎదురుచూస్తున్నారు. ఎంతో కొంత ఏమైనా సహకారం అందుతుందేమో అని ఆఫీసుల చుట్టూ వృత్తిదారులు తిరుగుతున్నారు.

ఉత్పత్తి వృత్తులు చేసెవారు నేత, గీత, మత్స్య, గొర్రెలు మేకలు పెంపకం, ఇనుము, కలప, ఇత్తడి, బంగారం, అల్లికలు, దూదేకుట, రాల్లు కొట్టడం, కుండలు, మేదర, టైలరింగ్, సేవా వృత్తులు చేసేవారు రజక, క్షౌర, సాంస్కృతిక వృత్తులు చేసేవారు ఒగ్గు కథ, మందహెచ్చులు, దుబ్బుల కొలుపు, వాయిద్య కళాకారులు, పడపోత్ర, గంగిరెద్దుల, జెట్టి, ఏనూటి, సంచార జాతులు ఎంబీసీలు తదితరులు నేటికి గననీయమైన సంఖ్యలో ఉన్నారు. వృత్తుల్లోకి బడా పెట్టుబడి దారులు ప్రవేశించడంతో వ్యాపారంగా మారి వృత్తిదారులు వారి కింద జీతాలు తీసుకొని పనిచేసే కార్మికులుగా మారిపోతున్నారు. చేనేత, స్వర్ణకారులు ఆకలి చావులకు, ఆత్మహత్యలకు గురవుతున్నారు. లిక్కర్ శీతల పానీయాల దాటికి కల్లుగీత వృత్తి మరింతగా దెబ్బతింటున్నది. రజక, క్షౌర లాంటి సేవా వృత్తులు యాంత్రీకరణ వల్ల ఆదాయం కోల్పోతున్నారు. పెత్తందారుల చేత కులవివక్ష, అవమానాలు, సాంఘీక బహిష్కరణలకు, దాడులు, దౌర్జన్యాలకు, హత్యలకు గురవుతున్నారు. మత్స్య సంపద రియల్ ఎస్టేట్, పట్టణీకరణ, పారిశ్రామికీకరణ వలన చెరువులు, కుంటలు, జలవనరులు కబ్జాలు కాలుష్యానికి గురవుతున్నాయి. గొర్రెలు, మేకలు పెంపకం వృత్తిలోకి పెట్టుబడిదారులు ప్రవేశిస్తున్నారు. వైద్యం, మేత సరిపడా ప్రభుత్వం అందించలేక పోతుంది. వడ్డెర, వడ్రంగి, ఇనుము పని, బంగారం, ఇత్తడి, శిల్పాలు చెక్కుట, దూదేకుల, కుమ్మరి, దాసరి, సగర, ఉప్పర, బట్రాజులు, బోయ, పూసల, మేదర, టైలర్ వీరితో పాటు బ్యాండు, వాయిద్య, ఒగ్గు, మంద హెచ్చుల, దుబ్బుల కొలుపు, పడపోత్ర, గంగిరెద్దుల, జెట్టి, ఏనూటి తదితర సాంస్కృతిక వృత్తులవారు వృత్తిలో బ్రతకలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రతి సంవత్సరం బడ్జెట్ లో కేటాయింపులు చేసి ఆచరణలో ఖర్చు చేయడం లేదు నిరుపయోగంగా మారుతున్నాయి. ఆ సంవత్సరం ఖర్చు కాకపోతే తదుపరి బడ్జెట్ లో వాటిని కలిపి ఖర్చు చేసే విధంగా బీసీ సబ్ ప్లాన్ చట్టం చేయాలి. వృత్తి చేసేవారి ఉపాది భద్రతకు, సామాజిక రక్షణకు, చిత్తశుద్ధితో పనిచేయాలి. సంక్షేమానికి బడ్జెట్ లో తగిన నిదులు కేటాయించాలి.



రాష్ట్ర చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ కన్వీనర్
యం.వి.రమణ

2026-27 బడ్జెట్ లో 25 వేల కోట్లు కేటాయించాలని, వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ వర్గీకరించి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 17న ఇందిరాపార్క్ వద్ద వృత్తిదారులందరూ మహాధర్నా నిర్వహించబోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టి వృత్తిదారులను ఆదుకుంటుందని ఆశిద్దాం..

## నూతన ఉత్సాహాన్ని ఆవిష్కరించిన “అల్ఫోర్స్ ప్లానెట్






**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మార్చి 15 ,(చట్టం బ్యూరో) :** చిన్నారులకు నాణ్యమైన విద్యను అందించాలని మరియు ప్రాథమిక దశ నుండే నైతిక విలువల పట్ల కూడా అవగాహన కల్పించాలని తద్వారా వారికి విషయాలను పట్టు సాధించేదందుకు చాలా అవకాశం ఉంటుందని డాక్టర్ రమ్య గారు, హెచ్ఓడి కెమ్స్, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారితో కలిసి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ ప్రాంగణంలో “వండర్ఫేర్” పేరుతో నిర్వహించినటువంటి అల్ఫోర్స్ ప్లానెట్ కిడ్స్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులకు ఆడుతూ పాడుతూ విద్యను అందించాలని మరియు ఎటువంటి ఒత్తిడి లేకుండా చదువు నేర్పించాలని వారు చెప్పారు. ప్రాథమిక దశ నుండే విద్యార్థులకు అన్ని విధాలుగా ప్రోత్సాహంతో పాటు విశ్వాసం కలిగించాలని వారు అభిప్రాయపడ్డారు అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు ప్రత్యేకమైన ప్రణాళికను రూపొందించడమే కాకుండా వారిని చక్కగా అమలుపరుస్తూ విద్యార్థులకు వివిధ విషయాలలో పట్టు సాధించే ప్రోత్సాహం కలిగించడం చాలా గొప్ప పరిణామమని వారు చెప్పారు.

విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గత 36 సంవత్సరాలుగా అల్ఫోర్స్ విద్యాసంస్థలు తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి ఎనలేని కృషి చేస్తున్నదని మరియు నేటికి తరగని ఉత్సాహంతో కృషి చేస్తున్నదని గుర్తు చేశారు. విద్యార్థులు తప్పనిసరిగా సంస్కృతిక కార్యక్రమాల పట్ల దృష్టిని పెంపొందించుకోవాలని మరియు ఒత్తిడి నుండి ఉపశమనం పొందాలని వారు సూచించారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు నృత్యాలు మరియు ఆలపించిన గేయాలు, పద్యాలు ఆలోచింపచేసాయి. వార్షిక ప్రణాళికలో భాగంగా నిర్వహించినటువంటి పలు ప్రతిభాపాటవ పోటీలలో మరియు క్రీడల పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ నెల 30వ తారీకున జరగబోయే ఎస్సీ ఎస్టీ విస్తృతస్థాయి సమావేశానికి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేద్దాం,





**జిల్లా పరిషత్ వైస్ చైర్పర్సన్ వేదాంతం నాగరత్నమ్మ**

**నార్పల మార్చి 15, (చట్టం) న్యూస్ :** నార్పల మండల కేంద్రంలో కేశేపల్లి, గడ్డం నాగేపల్లి గ్రామాలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ప్రభుదాస్ ఆధ్వర్యంలో సమావేశం జరిగినది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ వైస్ చైర్పర్సన్ వేదాంతం నాగరత్నమ్మ హాజరై వారు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ గారి ఆధ్వర్యంలో ఈనెల 30న జరిగే ఎస్సీ ఎస్టీ ల విస్తృత స్థాయి సమావేశం తో ఎస్సీ ఎస్టీ ఏకమై ఐకమత్యాన్ని చాటుకోవాలని తెలిపారు అదే విధంగా దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి హయాంలో మంత్రివర్గంలో పనిచేసిన డాక్టర్ సాకే శైలజనాథ్ గతంలో రాష్ట్రంలో మరియు నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేశారు మరియు ఈ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే మరొకసారి శైలజనాథ్ గారిని ఎమ్మెల్యేగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది 2029 సంవత్సరంలో జరిగే ఎన్నికల్లో శైలజనాథ్ గారికి భారీ మెజారిటీతో గెలిపించి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారిని ముఖ్యమంత్రి చేసుకొని ఎస్సీ ఎస్టీలు అభివృద్ధి చెందాలంటే జగన్మోహన్ రెడ్డి గారితోనే సాధ్యమవుతుందని కూటమి పాలనలో దాడులు పైన అత్యాచారాలు వంటి అరాచక శక్తుల నుండి విముక్తి పొందాలంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చేసుకొని ఎందుకు కష్టపడి పని చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు అదేవిధంగా ఎస్సీ ఎస్టీ సమావేశంలో ఇక సంఖ్యలో హాజరై మన ఐకమత్యాన్ని చాటుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నమయ్య జిల్లా ఎస్సీసెల్ ఇన్చార్జ్ చామలూరు రాజగోపాల్ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి సాకే రామాంజనేయులు సింగనమల నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు మంత్రి ఆంజనేయులు కేశేపల్లి ఎంపీటీసీ మీసాల సావిత్రమ్మ నార్పల మండలం ఎస్సి సెల్ అధ్యక్షులు ప్రభుదాస్ ఉపాధ్యక్షుడు రామయ్య గార్లదిన్నె మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మూలింటి నారాయణస్వామి ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షులు పెద్దప్పయ్య మాజీ సర్పంచ్ నాగలింగారెడ్డి గడ్డం నాగేపల్లి గ్రామ అధ్యక్షుడు బాలకృష్ణ .సోషల్ మీడియా అధ్యక్షుడుఅనిల్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు స్పందించిన అధికార యంత్రాంగం

**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం మార్చి 15 చట్టం ప్రతినిధి :** ఆగిరిపల్లి మండలం లో జరుగుతున్న అక్రమ మైనింగ్ గురించి ప్రజలు ఎన్నిసార్లు అధికారులకు మొలపెట్టుకున్న స్పందించని అధికారులు ఎట్టకేలకు స్పందించారు .ఆగిరిపల్లి చుట్టుపక్కల కొండలను పిండి చేస్తున్న మైనింగ్ మాఫియాను అధికార యంత్రాంగం అండదండలు ఉన్నాయి అనేది సుస్పష్టం. అనుమతులు తీసుకుని గ్రావెల్ తవ్వవలసి ఉండగా అదేమీ పట్టించుకోని మైనింగ్ మాఫియా కొండలని పిండి చేస్తున్నారు. ఈదులగూడెం, తోటపల్లి ,చొప్పరమెట్ల, నరసింగపాలెం మొదలగు గ్రామాలలో మైనింగ్ నిర్వహిస్తున్నప్పటికీ అక్కడి గ్రామ ప్రజలు అడ్డుపడటం తో మైనింగ్ మాఫియా తవ్వకాలు చేయటం లేదు.ఆగిరిపల్లి మండలం కలటూరు గ్రామంలో అనధికారంగా గ్రావెల్ తవ్వకాలు జరుగుతున్నాయని సమాచారం అందిన నేపథ్యంలో, శ్రీయుత తహసీల్దారు వారి ఆదేశాల మేరకు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆగిరిపల్లి మరియు గ్రామ రెవెన్యూ అధికారి కలటూరు ఫీల్డ్కు వెళ్లి విచారణ నిర్వహించగా, అక్కడ ప్రోక్లైన్ యంత్రం ద్వారా గ్రావెల్ తవ్వకాలు జరుగుతున్నట్లు గమనించబడినది. అందువలన సదరు ప్రోక్లైన్ యంత్రాన్ని సీజ్ చేయడం జరిగింది. అలాగే సీజ్ చేసిన ప్రోక్లైన్ యంత్రాన్ని కార్యాలయానికి




తరలించవలసిందిగా గ్రామ రెవెన్యూ అధికారి కలటూరు వారికి ఆదేశించడం జరిగింది.

చట్టం సాహితీ లోకం
95814 19999

## మా అమరజీవికి సుగంధ మల్లె దండ



అది అదిగో అమరావతి అమరజీవి స్మారక చిహ్నం చిరస్థాయి చిరస్మరణీయం సజీవం

అది ఆంధ్రుల గుండె చప్పుడు పొట్టి శ్రీరాముల గట్టి త్యాగ ఫలం

భాషా ప్రయుక్త రాష్ట్రాల ఆవిర్భావానికి అంకురార్పణగా నిలిచిన ఆ ఆత్మబలిదానం మన ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక

యాభై ఎనిమిది రోజుల అంకిత యాగం ప్రాణ ప్రయాణం

స్వభాష పాలిత రాష్ట్రం కోసం నిస్వార్థ సేవా భావం
తెలుగు జాతికి కీర్తి కిరీటం తెలుగు తల్లికి ధారణ


సకల సంపదల స్వశక్తితో త్రిలింగ తెలుగు వెలుగుల కాంతిరేఖలతో
తేజోమయంగా ప్రకాశించే ఘనత మనదే

తెలుగు నేల గొప్పతనం తెలుగు నేతల ఆత్మగౌరవ నినాదాల కేరింతల ఆనంద సాగరం

తెలుగు వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాది రాళ్లు వేసిన ప్రపంచ చరిత్ర చెబుతున్న సంతోష సందర్భం


తెలుగు జనుల హృదయాలు ఉప్పొంగే అమరావతి
సంబరాల తరంగాల రాగాలు

రచన: సయ్యద్ హయ్యూల్ హయ్యూమ్
చురకశ్రీ, కావలి
నెల్లూరు జిల్లా



చట్టం సాహితీ లోకం
95814 19999

## అమ్మ జగన్మాత జగదాంబ త్రిలోక భువనైక మాత రక్షణ




ఈ పవిత్ర భారత వేద పుణ్య భావన భూమిలో సదా స్త్రీ రూప మాతృమూర్తి సేవకే అత్యధిక ప్రాధాన్యతిచ్చును! అందుకే ఈ పవిత్ర భారత భూమిలో 18 అష్టాదశ, శక్తి పీఠములు, శతనామాష్ట108 ఉపశక్తి పీఠములునిత్యదూప దీప పూజా కైంకర్యములతో

భక్తులతో అలరారుచున్నవి! భక్త పోతన మహాశయుడు భాగవతము దుర్గఅమ్మ ను అభివర్ణించినట్లు!
అమ్మల గన్నయమ్మ! ముగ్గు రమ్మల మూలపుటమ్మ! చాలపెద్దమ్మ! సూరారులమ్మ! తన్నులో నమ్మిన వేల్పుటమ్మ ల మనమ్ముల నిల్చెడియమ్మ! కడుపారెడి బుచ్చెడి యమ్మ! దుర్గ మాయమ్మ! యిప్పుతుక
కృతాబ్ధి మహాత్వ కవిత్వ పటుత్వ సంపదల్!

ఏమి రూపము! ఆ మోములో ఎంత చక్కదనమో!మచ్చలేని పూర్ణ చంద్ర బింబము! ఆ మోము మౌనమోహనం! చీకు చింత లేదు! చిరునవ్వు పరిమళములు వెదజల్లు! ప్రశాంతతకు ప్రతిరూపం!

ఆ సులోచనములు ప్రేమకు ప్రతిరూపం! రక్షణ ఇచ్చే రామ బాణాలు! ముఖ వర్చస్సు తేజస్సు భక్తుల గుండెల్లో గుబులు ఖండించు!
ఆ పెదవులపై దరహాసము మనలను పలకరించి,ఆనంద సాగరంలో తేలియాడించు!ఆ తల్లి మాతృత్వ వాత్సల్యమే
మన జీవన జీవిత ప్రగతికి సుందర సిరి సోపానములు!
మాతృదేవతా మూర్తియే నమః ఓం శాంతి శాంతి శాంతిః

డాక్టర్ ప్రాత రాజశేఖర్,
ప్రభుత్వ విశ్రాంత గురుకుల ఉపాధ్యాయులు,చోడవరం.



చట్టం సాహితీ లోకం
95814 19999

## దాంపత్యానికి నిజమైన బలం




రోజంతా పరుగులు...
బాధ్యతల భారంతో
మనసు మాటలు మౌనమైపోతాయి.


కానీ రాత్రి
నిశ్శబ్దం కమ్ముకున్న పడకగదిలో
రెండు హృదయాలు మాట్లాడుకుంటాయి.
కళ్లలోకి కళ్ళు పెట్టి
మాటల్లో ప్రేమ కలిపితే
దూరాలు కరిగిపోతాయి.

అది సాధారణ సంభాషణ కాదు
అనుబంధాన్ని కట్టిపడేసే
ఆప్యాయత గుసగుసలు.
అక్కడ గొడవలకు చోటులేదు ,
పాత గాయాలు అవసరం లేదు.

పెళ్లి జ్ఞాపకాలు
హనీమూన్ నవ్వులు
మరిచిపోలేని చిన్న క్షణాలు
వాటిని గుర్తు చేసుకుంటే
బంధం మళ్లీ కొత్తగా పూస్తుంది.


ఎందుకంటే
భార్యాభర్తల మధ్య
మనసు విప్పి చెప్పిన
ఆ ఏకాంతపు మాటలే
దాంపత్యానికి నిజమైన బలం.

రామడుగు వేణుగోపాల్
దోహా , ఖతార్ (మంథని)



చట్టం సాహితీ లోకం
95814 19999

## అర్థం కాని నాన్న!




తరతరాలుగా నాన్న
తన పని తాను చేసుకుపోతున్నాడు
కదిలే సూర్యుడిలా...!

బిడ్డల జననానికి
తాను కారణభూతుడవుతున్నాడు
సృష్టి విధాతలా...!

పిల్లల అభివృద్ధికై
నిరంతరం పాటుపడుతున్నాడు
గడియారం ముల్లులా!

కష్టాలెన్ని వచ్చినా
బెదరక ధైర్యంగా నిలబడతాడు
సమున్నత పర్వతంలా!

సంసార పోషణ కోసం
శ్రమపడుతూ పరుగులు తీస్తుంటాడు
పారే నదీ ప్రవాహంలా!

కుటుంబ రక్షణ కోసం
ఎన్నో విధాలుగా కాపు కాస్తుంటాడు
బార్డర్లో సైనికుడిలా...!

అనుభవ పాఠాలను
అర్థం చేసుకోవాలని బోధిస్తాడు
ఓ గురువులా...!

అయినా... అందరికీ నాన్న
ఎందుకో అర్థం కాకుండా ఉండిపోతాడు
చేతికందని ఆకాశంలా...!

E.V.V.S. వర ప్రసాద్
కవి, తెలుగు ఉపాధ్యాయుడు
తుని. (కాకినాడ జిల్లా)
కలం పేరు : వరశ్రీ



చట్టం సాహితీ లోకం
95814 19999

## అలసట యెందులకు?



దేహం ఎందుకో గానీ బాగా అలసిపోయింది.
పొద్దుట నుంచి విశ్రాంతి లేక అటు ఇటు తిరిగి,
వెన్నుపూస ఆడించడానికి కాసింత విరామం దొరకక
అలసిపోయిన దేహానికి కానుకగా కాసింత నొప్పులు.
ప్రసవ వేదన నొప్పులు కాదు,పని వలన వచ్చిన నొప్పులు.
నీవు చేసిన పని కాదు ముఖ్యం. ఇచ్చిన ఫలితమే గణనం.
ఎందులకు నీకు అలసట? ఏమంత సాధించావని?
జీవితంలో అలసట పేరుతో తీసుకోవద్దు విశ్రాంతి.
ఏదో ఒకటి సాధించినప్పుడు మాత్రమే నీ అలసటకు అర్థం.
పతి ప్రాణం కోసం సమవర్తిని ఎదిరించిన సతీ సావిత్రిని తలచుకో.
పరమేశ్వరుడిపై నమ్మకంతో కాలదండానికి ఎదురు నిలిచిన మార్కండేయుడి గాథ నీకు ఏమి నేర్పింది? పట్టిన పట్టును ఎన్నడూ వదలబోకు.
వానరసేన సహాయంతో రామచంద్రుడు లంకకు వారధిని కట్టలేదూ?
ఏమీ సాధించని నీ జీవితంలో ఏ భావనకు లేదు పరమార్థం.
చేరుకోవలసిన మజిలీలు నీకు ముందున్నాయి.
ఎట్టి పరిస్థితుల్లోనూ ఆపివేయకు నీ నడక.
నీ ఎదురుగా ఒక లక్ష్యం ఉన్నప్పుడు నీకు వేయదు అలసట.
నీవు సాధించవలసిన గమ్యం కనుచూపు దూరంలోనే ఉంది.
ఇప్పుడు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగకు. తీసుకోకు విరామాన్ని.
నీవు చేరవలసిన శిఖరం చేరాక కిందకు చూడు.
నీ అలసట మొత్తం పారిపోతుంది. అంతా ప్రశాంతి.
బరువులు ,బాధ్యతలు తీరాయనే సంతృప్తి మిగులుస్తుంది శాంతి.
ఎప్పటికప్పుడు నిన్ను నీవు ఉత్తేజ పరచుకోవాలి.
ఎప్పటికప్పుడు శక్తిని తిరిగి తెచ్చుకోవాలి. కొనసాగించాలి నడక.

రచన:ముక్కా సత్యనారాయణ
పెనుగంచిప్రోలు,
ఎన్టీఆర్ జిల్లా

చట్టం సాహితీ లోకం
95814 19999

## స్వయం కృషి



ముత్తాతలు ఇచ్చిన అంతస్థులతో
తాతలు ఇచ్చిన ఆస్థులతో
తల్లిదండ్రులు ఇచ్చిన వ్యాపారాలతో
కట్టుకున్న భార్య తెచ్చిన కట్నంతో
రాజకీయ అండదండలతో
ఎవరైనా ఎదగవొచ్చులే
కానీ... ఎటువంటి సపోర్టు లేకుండా
తమ స్వయం కృషితో ఎదిగి
జీరో స్థాయి నుంచి
హీరో స్థాయి వరకు
ఎదిగిన వారు ఎంత మంది ఉన్నారు?

ఇప్పుడున్న ప్రస్థుత సమాజంలో
నువ్వు కూడా స్వయంకృషితో
ఎదిగిచూడు అప్పుడు తెలుస్తుంది
అది ఎంత భారంగా ఉంటుందో
ఎన్ని కష్టాలు అనుభవించాలో
నీకు కూడా అవగతమవుతుంది.

పారే జలపాతపు దారికి
బండరాళ్ళు అడ్డురాకపోతే
శ్రావ్యమైన శబ్దాలను వినలేం

అందుకే... కొన్ని సందర్భాల్లో
జీవించేటప్పుడు కష్టం వచ్చినప్పుడే
అవి నువ్వు అనుభవించినప్పుడే
బాధకు, సుఖానికి మధ్య తేడా ఏంటో
నీకు బాగా తెలుస్తుంది
కష్టాలను అధికమించినప్పుడే
జీవితం విలువ తెలుస్తుంది.

రచన : కె. మురళీమోహన్ రాజు
నెల్లూరు.
చరవాణి : 9866179385

చట్టం సాహితీ లోకం
95814 19999

## విధ్వంసకర ఆ నల్లని మేఘాలు..?

ఆకాశపు నీలి కురులపై
రగిలిన చిచ్చు ఆ నల్లని పొగ...
అగ్రరాజ్యాల అహాల
కొలిమిలో సమర్పించిన
అమాయకుల సమిధల సెగ...

శాంతికపోతాల రెక్కలు తెగి
నెత్తురు చిందుతున్న వేళ
మారణాయుధాల గర్జనల
మధ్య మౌనంగా రోదిస్తోంది
భూగోళం ఒక పీడకలలా...

కూలిన భవనాల శిథిలాలు..
మట్టిలో కలిసిన పసివాళ్ళ
కలల సమాధులు...
తెగిన తాలిబొట్లు..
ఆరిన దీపాలు.. అన్నీ
అధికారదాహానికి బలిపశువులే...

క్షిపణుల వర్షంలో
తడిసిన నేల
రక్తపు మడుగులో
విలవిలలాడుతుంటే
చూసీ చూడనట్లు
నక్కిన దైవం రాతివిగ్రహంలా
మిగిలిపోయే ఒక ప్రశ్నార్థకంలా...

కంటిపాపల్లో
కాంతిని తుడిచేసే
ఈ అంధకార అహంకార
యుద్ధం ఎవరికోసం..?
పగా ప్రతీకారాల మంటల్లో
మానవత్వాన్ని ఆహుతి చేసే
ఈ వినాశనం ఎవరికోసం..?

దట్టమైన నల్లని పొగలు
కమ్ముకున్న ఆకాశం కింద
చావుకేకలే నేటి నిత్యసత్యాలు
చరిత్ర పుటల్లో మిగిలేవి కేవలం
అస్థిపంజరాల కుప్పలే...కన్నీటి రెప్పలే
వద్దువద్దు యుద్ధం వద్దు శాంతియే ముద్దు

రచన: కవి రత్న
సాహిత్య ధీర
సహస్ర కవి భూషణ్
పోలయ్య కూకట్లపల్లి
అత్తాపూర్ హైదరాబాద్.





చట్టం సాహితీ లోకం
95814 19999

## శంకరా కరుణించరా గేయం



శంకరా కరుణించరా
శివ శివా దయ జూడరా
గౌరీపతీ కరుణామయా
గిరిజాపతీ జాగేలనయా

శ్రీశైల వాసా మల్లిఖార్జునా
సౌరాష్ట్ర నిలయా ఓ సోమనాథా
ఉజ్జయిని లోన మహాకాలా
ఓంకార రూపా అమరేశ్వరా

పర్లిలోన వైద్యనాథుడవు
డాకిన్యాం భీమశంకరుడవు
సేతుబంధనంలో రామేశ్వరుడవు
నాగేశ్వరుడవు దారుకావనిలో

వారణాసిలో విశ్వేశ్వరుడవు
త్రయంభకుడవు గౌతమీ తీరాన
హిమాలయాలలో కేధారీనాథుడవు
ఘుష్మేశ్వరుడవు శివదేవానీవు

ద్వాదశ జ్యోతిర్లింగ రుపాలను
దర్శించినను జన్మ పావనము
హిమవన్నగంపై అమరనాథుడవు
కైలాసములో కొలువై ఉంటావు

లింగ రూపకుడవై ఉంటావు
భక్తుల మొరలను వింటావు
బోలాశంకరుడవని అంటారు
పార్వతి, గంగల పతి నీవు

అక్కి నర్సింలు గౌడ్
విశ్రాంత ఉపాధ్యాయుడు
మల్లాపూర్ రంగారెడ్డి జిల్లా
కవి గాయకుడు

# సల్మాన్ అఘాపై ఐసీసీ చర్యలు



పాకిస్థాన్ వైస్ కెప్టెన్ సల్మాన్ అలీ అఘాపై ఐసీసీ చర్యలు తీసుకుంది. బంగ్లాదేశ్‌తో శుక్రవారం జరిగిన రెండో వన్డేలో సల్మాన్ అఘా రనౌట్ అయిన తీరుపై తీవ్ర దుమారం రేగుతున్న సంగతి తెలిసిందే. ఇది క్రీడాస్ఫూర్తికి విరుద్ధమని కొందరంటే.. మరికొందరు కాదని వాదిస్తున్నారు. నాన్‌స్ట్రైకర్‌లో ఉన్న సల్మాన్ అఘా.. బ్యాటర్ ఆడిన బంతి తన బ్యాట్‌కు తగలడంతో బౌలర్‌కు అందించే ప్రయత్నం చేశాడు. కానీ బౌలర్ బంగ్లాదేశ్ కెప్టెన్ అయిన మెహ్‌దీ హసన్ మిరాజ్ బంతిని వికెట్లకు కొట్టి రనౌట్ చేశాడు. దాంతో తీవ్ర అసహనానికి గురైన సల్మాన్ అఘా.. మైదానం వీడుతూ తన గ్లోవ్స్, బ్యాట్‌ను నేలకు కొట్టాడు. ఈ చర్యను తప్పుబట్టిన ఐసీసీ.. మ్యాచ్ రిఫరీ నీయముర్ రషీద్ ఫిర్యాదుతో సల్మాన్ అఘా లెవల్ 1 నేరానికి పాల్పడినట్లు తేల్చి ఒక డీమెరిట్ పాయింట్ కేటాయించింది. 'క్రికెట్ వస్తువలను అగౌరవపరిచినట్లు అఘాపై ఫిర్యాదు అందింది. మైదానంలోనే అతను హెల్మెట్, గ్లౌవ్స్, బ్యాట్‌ను విసిరేసినట్లు తేలింది. గతంలో అతని నుంచి ఇలాంటి ప్రవర్తన చూడలేదు. కానీ తాజాగా అతను ప్రవర్తించిన తీరుపై చర్యలు తీసుకుంటున్నాం. అతని ఖాతాలో ఒక డీమెరిట్ పాయింట్‌ను జత చేశం. బంగ్లాదేశ్ ఆటగాడు లిటన్ దాస్‌తో వాగ్వాదంపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. అది కేవలం అపార్థంగా పరిగణించాం. మేం చట్ట ప్రకారమే నడుచుకున్నాం. నిష్పక్షపాతంగా వ్యవహరించి ఈ తీర్పు ఇచ్చాం.'అని ఐసీసీ తమ ప్రకటనలో పేర్కొంది. 24 నెలల వ్యవధిలో 4 డీమెరిట్ పాయింట్స్ వస్తే ఒక టెస్ట్ లేదా రెండు టీ20లు/ వన్డేలు ఆడకుండా నిషేధం విధిస్తారు.తన రనౌట్ నిబంధనల ప్రకారం సరైనదే అయినా.. క్రీడాస్ఫూర్తికి విరుద్ధమని సల్మాన్ అలీ అఘా అభిప్రాయపడ్డాడు. తానైతే క్రీడాస్ఫూర్తికే ప్రాధాన్యత ఇచ్చేవాడినని, పాకిస్థాన్ ఎప్పుడూ ఇలా చేయలేదని, భవిష్యత్తులో కూడా చేయబోమని స్పష్టం చేశాడు. బంతి తన ప్యాడ్‌తో పాటు బ్యాట్‌కు తగలడంతోనే బౌలర్‌కు అందించాలనుకున్నాని, తనకు పరుగు తీసే ఉద్దేశం కూడా లేదని సల్మాన్ అఘా పేర్కొన్నాడు. మరోవైపు మెహ్‌దీ హసన్ మిరాజ్ తన చర్యను సమర్థించుకున్నాడు. ఆ సమయంలో తాను బంతిని మాత్రమే చూశానని తెలిపాడు. ఒకవేళ ఆ బంతిని తాను వదిలేసి ఉంటే సల్మాన్ అఘా కచ్చితంగా పరుగు కోసం వెళ్లేవాడని పేర్కొన్నాడు. ఆ సమయంలో తన ఆలోచన ఇలానే ఉందన్నాడు.

# బంగ్లా, పాక్ జట్ల మధ్య రనౌట్ చిచ్చు

బంగ్లాదేశ్, పాకిస్థాన్ జట్ల మధ్య జరిగిన రెండో వన్డే లో పాకిస్థాన్ బ్యాటర్ సల్మాన్ అలీ ఆఘా రనౌట్ అయిన తీరు ప్రస్తుతం క్రికెట్ ప్రపంచంలో పెద్ద చర్చకు దారితీసింది. క్రీడా స్ఫూర్తి కి విరుద్ధంగా బంగ్లాదేశ్ కెప్టెన్ మెహిదీ హసన్ మిరాజ్ వ్యవహరించారంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నియమ నిబంధనల ప్రకారం అది అవుట్ అయినప్పటికీ, నైతికత విషయంలో మాత్రం తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.పాకిస్థాన్ ఇన్నింగ్స్ 39వ ఓవర్లో ఈ ఘటన జరిగింది. సల్మాన్ ఆఘా ఆడిన ఒక షాట్ బౌలర్ మిరాజ్ వైపు వెళ్ళింది. బంతి డెడ్ అయిందని భావించిన సల్మాన్, క్రీజు వెలుపల ఉండి ఆ బంతిని అందుకుని బౌలర్‌కు అందించడానికి ప్రయత్నించాడు. అయితే, బంగ్లా కెప్టెన్ మిరాజ్ అనూహ్యంగా వేగంగా కదిలి బంతిని అందుకుని, బ్యాటర్ క్రీజులో లేని సమయాన్ని చూసి వికెట్లను పడగొట్టాడు. దీనిపై అప్పీల్ చేయగా, థర్డ్ అంపైర్ నిబంధనల ప్రకారం సల్మాన్ ఆఘాను రనౌట్‌గా ప్రకటించారు. దీంతో నిరాశకు గురైన సల్మాన్, తన హెల్మెట్‌ను నేలకేసి కొట్టి ఆగ్రహంతో మైదానాన్ని వీడారు. ఈ ఘటనపై మాజీ క్రికెటర్లు సోషల్ మీడియా వేదికగా తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు వికెట్ల కోసం ఎంత కసి ఉన్నా ఇలాంటి రనౌట్‌ను సమర్థించలేం. అది కూడా ఒక కెప్టెన్ ఇలా చేయడం తగదు. యువ క్రికెటర్లు దీనిని చూసి నేర్చుకోవద్దు. క్రీడా స్ఫూర్తి లేని ఆటను క్రికెట్ అని పిలవలేం అని మహ్మద్ కైఫ్ ఘాటుగా స్పందించారు. పాకిస్తాన్ మాజ క్రికెట్ రమీజ్ రాజా నిబంధనల ప్రకారం అతను అవుట్ కావచ్చు కానీ, క్రీడాకారుల హుందాతనం ఇక్కడ దారుణంగా దెబ్బతింది. కేవలం బంతిని బౌలర్‌కు తిరిగి ఇచ్చే ప్రయత్నంలో ఉన్న బ్యాటర్‌ను రనౌట్ చేయడం సరికాదని వ్యాఖ్యానించారు. ఈ వివాదంపై బంగ్లా కెప్టెన్ మిరాజ్ స్పందించారు. తాము రూల్స్ ప్రకారం మ్యాచ్ ఆడామన్నారు. చారిటీ కోసం ఆడలేదన్నారు. . తాను కేవలం బంతి కోసం చూశానని, ఆ సమయంలో బ్యాటర్ క్రీజుకు దూరంగా ఉండటంతో రనౌట్ చేశానని చెప్పుకొచ్చారు. తాను నియమాలకు లోబడే వికెట్ తీశానని సమర్థించుకున్నారు. పాకిస్థాన్ బ్యాటర్ సల్మాన్ ఆఘా కేవలం సహాయం చేయడానికి ప్రయత్నించాను కానీ పరుగులు తీయడానికి కాదు. నా స్థానంలో వేరే వారు ఉంటే ఇలా చేసేవారు కాదేమో అని తన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనతో క్రికెట్‌లో నియమాలు ముఖ్యమా లేక క్రీడా స్ఫూర్తి ముఖ్యమా? అనే పాత చర్చ మళ్లీ తెరపైకి వచ్చింది. ఒక వికెట్ కోసం ప్రత్యర్థి ఆటగాడి నిజాయితీని అవకాశంగా తీసుకోవడంపై క్రీడాభిమానులు కూడా భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.



## తమిళ కవి వైరముత్తుకు జ్ఞానపీఠం

**అభినందనలు తెలిపిన స్టాలిన, కమల్ హసన్**

చెన్నై,మార్చి14 : సాహితీ పురస్కారాల్లో అత్యున్నతమైన జ్ఞానపీఠ్ పురస్కారానికి 2025వ ఏడాదికిగాను తమిళ సినీ గేయ రచయిత వైరముత్తు పేరును ఎంపిక కమిటీ శనివారం ప్రకటించింది. ఆయనకు ముఖ్యమంత్రి స్టాలిన్, రాజ్యసభ సభ్యుడు కమల్ హాసన్ తదితరులు తమ 'ఎక్స్' వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. తేని జిల్లా మేట్టూర్‌లో 1953లో జన్మించిన వైరముత్తు కళాశాల విద్యార్థిగా ఉన్నప్పుడు రాసిన 'వైకరై మేఘంగళ్' కవితా సంకలనం అప్పట్లోనే ఓ మహిళా కళాశాలకు పాఠ్యాంశంగా మారింది. తమిళనాడు ప్రభుత్వ అధికారిక భాషా కమిషన్‌లో పని చేస్తున్నప్పుడే 1980లో దర్శక దిగ్గజం భారతీరాజా తెరకెక్కించిన 'నిళల్గళ్' చిత్రం ద్వారా సినీ గేయరచయితగా తమిళ చిత్ర పరిశ్రమకు పరిచయమయ్యారు. కవితలు, నవలలు తదితర సుమారు 40 పుస్తకాలు, సినిమాలో సుమారు 7,500 పాటలు రాశారు. ఇప్పటికే ఆయన సాహిత్య అకాడమీ, సాధన సమ్మాన్, పద్మశ్రీ, పద్మభూషణ్ వంటి ప్రతిష్టాత్మక పురస్కారాలు అందుకున్నారు. ఉత్తమ గేయ రచయితగా 7 సార్లు జాతీయ పురస్కారాలు అందుకున్న ఏకైక రచయిత ఆయన మాత్రమే. ఉత్తమ గేయ రచయితగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి 6 సార్లు పురస్కారాలు అందుకున్నారు. జ్ఞానపీఠ్ పురస్కారాన్ని ఇప్పటికే రాష్ట్రానికి చెందిన అఖిలన్ (1975), జయకాంతన్ (2002) అందుకోవడం గమనార్హం. జ్ఞానపీఠ్ అవార్డుకు ఎంపికైన వైరముత్తుకు తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ అభినందనలు తెలిపారు. 'తన కవితా పటిమతో తమిళ భాషను శాసిస్తున్న 'కవిపేరరసు' (కవి సామ్రాట్) వైరముత్తుకు జ్ఞానపీఠ్ పురస్కారం దక్కింది. ఈ రోజే నేను వైరముత్తును కలిసి మాట్లాడాను. ఆ భేటీ ముగిసిన కొద్దిసేపటికే ఈ తీపి కబురు రావడం ఆ సంతోషాన్ని మరింత రెట్టింపు చేసింది' అని ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

# మా మధ్య కమ్యూనికేషన్ చాలా సింపుల్‌గా ఉంటుంది: సంజు

టీ20 ప్రపంచకప్ 2026 ఫైనల్లో న్యూజిలాండ్‌పై టీమిండియా సాధించిన చారిత్రాత్మక విజయంలో ఓపెనర్లు సంజూ శాంసన్, అభిషేక్ శర్మల జోడీ హైలైట్‌గా నిలిచింది.పవర్ ప్లేలోనే 98 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి కివీస్ బౌలర్లను వణికించారు. ఈ మ్యాచ్‌లో సంజూ 89 పరుగులు చేయగా, అభిషేక్ కేవలం 21 బంతుల్లోనే 52 పరుగులు చేసి విధ్వంసం సృష్టించాడు. ముగింపులో సంజూ సరదాగా ఒక సలహా ఇస్తూ.. "భాయ్.. ఇక నువ్వు త్వరగా పెళ్లి చేసేసుకో" అంటూ అభిషేక్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించాడు.



**మేము 'నిప్పు-నీరు' కాదు.. 'నిప్పు-నిప్పు' !**

విజయం అనంతరం ఇండియా టుడే కాన్క్లేవ్ వేదికగా సంజూ శాంసన్ తమ ఓపెనింగ్ కెమిస్ట్రీ గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. "చాలా మంది మా కాంబినేషన్‌ను ఫైర్ అండ్ ఐస్ (నిప్పు-నీరు) అనుకుంటారు. కానీ నిజానికి అది నిప్పు-నిప్పు కాంబినేషన్" అని సంజూ వ్యాఖ్యానించడం విశేషం. మ మధ్య ఉన్న బంధం గురించి సంజూ మాట్లాడుతూ.. "మా మధ్య కేరళ-పంజాబీ స్నేహం ఉంది. మా భాగస్వామ్యం చాలా సింపుల్‌గా ఉంటుంది. బంతి ఎలా వస్తోంది? అని అభిషేక్ నన్ను అడుగుతాడు. బానే వస్తోంది, సిక్సర్ కొట్టు అని నేను చెబుతాను. అంతకు మించి మేం దేన్నీ కాంప్లికేట్ చేయం" అని నవ్వుతూ చెప్పుకొచ్చారు. అభిషేక్ శర్మ ధైర్యాన్ని, అతని క్యారెక్టర్‌ను తాను ఎంతగానో ప్రేమిస్తానని సంజూ పేర్కొన్నారు. అభిషేక్ శర్మ కూడా తన లక్ష్యాల గురించి స్పష్టతనిచ్చారు. టోర్నీలో తనకు అనుకున్న ఆరంభం లభించకపోయినా, అంతిమంగా ట్రోఫీ గెలవడం తన కల అని ఆయన తెలిపారు. "ఒక్క ప్రపంచకప్‌తోనే నేను సంతృప్తి చెందను. దేశం కోసం మరిన్ని ఐసీసీ ట్రోఫీలు గెలవడమే నా లక్ష్యం" అని తన ఆశయాలను చాటారు. ఈ టోర్నీలో సంజూ శాంసన్ అద్భుతమైన ఫామ్‌ను కనబరిచి ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డును కూడా గెలుచుకున్నారు.

# 'ఇది ఆరంభం మాత్రమే': రోహిత్



గత రెండేళ్లుగా భారత క్రికెట్ సాధిస్తున్న అద్భుత విజయాలపై టీమిండియా దిగ్గజ ఆటగాడు రోహిత్ శర్మ సంతోషం వ్యక్తం చేశారు. ముంబైలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. అటు మహిళల జట్టు, ఇటు పురుషుల జట్టు ప్రపంచ వేదికలపై కనబరుస్తున్న ప్రతిభను కొనియాడారు. భారత క్రికెట్ ప్రస్తుతం అత్యున్నత దశలో ఉందని ఆయన పేర్కొన్నారు.

**ముంబై నుంచి మెన్స్ టీ20 వరకు.. విజయాల పరంపర**

మహిళల జట్టు ప్రపంచకప్‌ను నెగ్గడం, ఆ వెంటనే పురుషుల జట్టు కూడా టీ20 ప్రపంచకప్‌ను కైవసం చేసుకోవడం భారత క్రీడా చరిత్రలో ఒక గొప్ప మైలురాయి అని రోహిత్ అభివర్ణించారు. "ఈ విజయాలు కేవలం ఆరంభం మాత్రమే. ఇక్కడి నుంచి భారత క్రికెట్ వెనక్కి తిరిగి చూసే ప్రసక్తే లేదు" అని ఆయన కుండబద్దలు కొట్టారు. పురుషుల, మహిళల జట్లు రెండూ ప్రస్తుతం ఫుల్ 'మొమెంటం'లో ఉన్నాయని, ఇదే ఊపు భవిష్యత్తులోనూ కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ధోని రిటైర్మెంట్ పై ఉతప్ప ఏమంటున్నారు?





ఐపీఎల్ 2026 సీజన్ మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానుంది. ఈ క్రమంలో టీమిండియా మాజీ ఆటగాడు రాబిన్ ఉతప్ప ధోని రిటైర్మెంట్ గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. మహేంద్ర సింగ్ ధోని ఈ ఏడాదితో తన ఐపీఎల్ ప్రయాణాన్ని ముగించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. దీనివల్ల ఈ సీజన్ ధోని అభిమానులకు ఎంతో ఎమోషనల్ గా మారనుంది.

**మెంటర్ పాత్రలో మిస్టర్ కూల్**

ఈ సీజన్‌లో ధోని కేవలం ఆటగాడిగానే కాకుండా మెంటర్ తరహాలో కనిపిస్తారని ఉతప్ప పేర్కొన్నారు. ప్రస్తుత కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్‌కు సలహాలు ఇస్తూ జట్టును ముందుండి నడిపిస్తారని చెప్పారు. తక్కువ బంతులు ఆడుతూ ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చే అవకాశం ఉందని ఆయన అంచనా వేశారు. ఇది యువ ఆటగాళ్లకు మంచి అవకాశాన్ని ఇస్తుంది.

**తొలి దశ షెడ్యూల్ మరియు ఎన్నికలు**

భారతదేశంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా బీసీసీఐ తొలి 20 మ్యాచ్‌ల షెడ్యూల్‌ను మాత్రమే విడుదల చేసింది. సిఎస్కె అభిమానులు ధోని ఆటను చూసేందుకు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. రాబోయే వన్డే ప్రపంచ కప్ 2027 గంభీర్ కోచింగ్‌కు పెద్ద పరీక్ష అని గంగూలీ గుర్తు చేశారు. ఈ ఏడాది క్రికెట్ ప్రియులకు భారీ వినోదాన్ని పంచనుంది.

# సరికొత్త రికార్డు సృష్టించబోతున్న 'పెద్ది'

టాలీవుడ్ గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, జాన్వీ కపూర్ జంటగా లెక్కల మాస్టర్ సుకుమార్ శిష్యుడు బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'పెద్ది' చిత్రం విడుదలకు ముందే సరికొత్త చరిత్ర సృష్టిస్తోంది. సాంకేతిక హంగుల విషయంలో రాజీ పడకుండా రూపొందుతున్న ఈ సినిమా, టాలీవుడ్ చరిత్రలోనే అడ్వాన్స్‌డ్ డాల్బీ ఫార్మాట్ లో విడుదల కానున్న తొలి చిత్రంగా అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. ఏప్రిల్ 30న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రం, వెండితెరపై సరికొత్త దృశ్యకావ్యాన్ని ఆవిష్కరించబోతోంది. ఇప్పటి వరకు భారతీయ చిత్ర పరిశ్రమలో 'వార్-2', 'కాంతార-2', 'ది గోట్ ' వంటి భారీ బడ్జెట్ చిత్రాలు మాత్రమే ఈ అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించుకోగా, ఇప్పుడు ఆ వరుసలో 'పెద్ది' చేరడం తెలుగు సినిమా గర్వించదగ్గ విషయం

ఈ అడ్వాన్స్‌డ్ డాల్బీ ఫార్మాట్ వల్ల ప్రేక్షకులకు థియేటర్లలో హైపర్ రియలిస్టిక్ వీడియో అనుభూతి కలుగుతుంది. అంటే, తెరపై కనిపించే ప్రతి దృశ్యం అత్యంత సహజంగా, కళ్లకు కట్టినట్లుగా కనిపిస్తుంది. దీనికి తోడు అద్భుతమైన సౌండ్ సిస్టమ్ తోడవ్వడంతో, సినిమాలోని ప్రతి శబ్దం ప్రేక్షకుడిని కథలో భాగం చేసేలా ఉంటుంది. ఉత్తర ఆంధ్ర నేపథ్యంలో సాగే ఈ రా అండ్ రస్టిక్ యాక్షన్ డ్రామాలో విజువల్స్ మరియు ఆడియో క్వాలిటీ




ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఉండబోతున్నాయని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. సాంకేతికత పరంగా టాలీవుడ్‌ను మరో మెట్టు ఎక్కించబోతున్న 'పెద్ది', బాక్సాఫీస్ వద్ద ఎటువంటి సంచలనాలు సృష్టిస్తుందో చూడాలి

Edited, Published and Owned by Baddala LaKshmi Narayana, and Printed at BADDAL Publications, #B.No.28/07, R.G.K. Apartments, Bellary Road, Kurnool - 518 003. A.P.
Editor Baddala Lakshmi Narayana, Redg. No. APTEL/2011/40367. chattamnews@gmail.com. baddalpublications@gmail.com. Cell: 916000 3999 / 4999 / 5999